
నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 30, సెప్టెంబర్ 2025 16 పేజీలు



## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



3లో...

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

2లో..



- విడుదలైన ఎన్నికల షెడ్యూల్
- మూడు విడతల్లో ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- అప్రమత్తమైన అధికారులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామ పంచాయతీలు
- 15586 వార్డుల్లో, 766 ఎంపిటిసి స్థానాలు,
- బీసీలకు సింహభాగం..
- అందరి దృష్టి హైకోర్టు తీర్పు పైనే..
- ఆశా వాహుల్లో టెన్షన్ టెన్షన్..

73 ఎంపిపి, జెడ్పీటిసి స్థానాలకు అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్

ప్రభాతవార్త - భువనగిరి/నడిగూడెం(సూర్యాపేట)

ఎప్పుడెప్పుడని ఎదురు చేస్తున్న ఎన్నిక షెడ్యూల్ ఎట్టకేలకు ఎన్నికల ప్రధాన కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతారావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావులు విడుదల చేశారు. నేటి నుంచి జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని వారు తెలిపారు. ఎన్నికల నియమవాళిని అతిక్రమించిన వారిపై చీ చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు.

## ఘనంగా.. సద్దుల బతుకమ్మ

2 లో..

ప్రభాతవార్త - భువనగిరి/నడిగూడెం(సూర్యాపేట)

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రంగురంగుల పూలను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ భాజా భజంత్రీలు నడుమ కోలాటాలు, భజనలు చేస్తూ బతుకమ్మ లను బతుకమ్మ ప్రాంగణాలకు చేర్చారు. మహిళలంతా ఒక్కచోట చేరి ఉయ్యాలలు ఊగుతున్న దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.





## నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తన అమలు

16లో...

అధికారులు తూ.చా తప్పకుండా పాటించాలి ..

వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి రద్దు ..

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 29 :

రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.



## ప్రజావానీ అర్జిలను త్వరితగతిన పరిష్కరించాలి

2లో...

కలెక్టర్ ఎం.హనుమంతరావు

భువనగిరి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

3లో...

# మోగిన 'స్థానిక' ఎన్నికల నగారా

*ప్రభాతవార్త - భువనగిరి/నడిగూడెం(సూర్యాపేట)*

ఎప్పుడెప్పుడని ఎదురు చేస్తూన్న ఎన్నిక షెడ్యూల్ ఎట్టకేళకు ఎన్నికల ప్రధాన కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతారావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావులు విడుదల చేశారు. నేటి నుంచి జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని వారు తెలిపారు. ఎన్నికల నియమవాళిని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. మొదటి దశలో ఎన్నికలను నిర్వహించే 2,45,810 మంది ఓటు హక్కు కలిగి ఉండగా, అందులో 1,21,992 మంది పురుషులు, 1,23,816 మం మహిలు ఓటు హక్కును కలిగి ఉన్నారు. రెండో విడతలో నిర్వహించనున్న పోలింగ్‌లో 2,86,430 ఓటు హక్కును వినియోగించోనున్నారు. ఇందులో 1,42,585 పురుషులు, 1,43,845 మహిళు ఉన్నారు. ఎన్నికల నిర్వాహణ కోసం 6889 మంది సిబ్బందిని సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. అక్టోబర్ 9న గ్రామ పంచాయతీ, వార్డు సభ్యులతో పాటు ఎంపిపి, జెడ్పీటిసి ఎన్నికలతో పాటు మండల పరిషత్, జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికల నిర్వాహణకు నోటిఫికేషన్ విడుదల చేసేలా ఎన్నికల కమీషన్ జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉండగా వాటి పరిధిలో 6 ఎంపిపి, జెడ్పీటిసిలు జనరల్‌కు, బీసీలకు 7, ఎస్సీలకు 3, ఎస్టీలకు 1 చొప్పున రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఇందులో 7 మహిళలకు కేటాయించారు. జెడ్పీ చైర్మన్ బిసి మహిళకు కేటాయించారు. మహిళలకు కేటాయించిన స్థానాల్లో జనరల్‌కు 3, బిసిలకు 2, ఎస్సీలకు 1 చొప్పున రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. జిల్లాలో 427 గ్రామ పంచాయలు, 3704 వార్డులకు, 178 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

**నల్లగొండ జిల్లాలో..**

నల్లగొండ జిల్లాలో 33 మండలాలు ఉండగా వాటి పరిధిలో 14 ఎంపిపి, జెడ్పీటిసిలు బీసీలకు, జనరల్‌కు 8, ఎస్సీలకు 6, ఎస్టీలకు 5 చొప్పున రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఇందులో 16 మహిళలకు కేటాయించారు. మహిళలకు కేటాయించిన స్థానాల్లో జనరల్‌కు 4, బిసిలకు 7, ఎస్సీలకు 3, ఎస్టీలకు 2 చొప్పున రిజర్వేషన్లు రిజర్వ చేశారు. జెడ్పీ చైర్మన్ ఎస్టీ మహిళకు కేటాయించారు. జిల్లాలో 869 గ్రామ పంచాయలు, 7494 వార్డులకు, 353 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

**సూర్యాపేట జిల్లాలో..**

సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉండగా వాటి పరిధిలో 10 ఎంపిపి, జెడ్పీటిసిలు బీసీలకు, జనరల్‌కు 5, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3 చొప్పున రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఇందులో 10 మహిళలకు కేటాయించారు. మహిళలకు కేటాయించిన స్థానాల్లో జనరల్‌కు 2, బిసిలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీలకు 1 చొప్పున రిజర్వేషన్లు రిజర్వ చేశారు. జెడ్పీ చైర్మన్ బిసి జనరల్‌కుకేటాయించారు. జిల్లాలో 486 గ్రామ పంచాయలు, 4388 వార్డులకు, 235 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

ఇదిలా ఉండగా బిసిలకు ప్రస్తుతం 41.96 శాతం, ఎస్సీలకు 19.35, ఎస్టీలకు 12.90 శాతం చొప్పున రిజర్వేషన్లు అమలు చేయగా మొత్తంగా వెరసి 74.20 శాతం రిజర్వు కాగా మిగిలిన 25.80 శాతంలో జనరల్ కేటగిరీలకు కెటాయించారు.

**ఎంపిటిసి, జెడ్పీటిసి స్థానాల్లో రెండు విడతల్లో పోలింగ్..**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల పరిధిలోని 178 ఎంపిటిసిలు, 17 జెడ్పీటిసి స్థానాలకు రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మొదటి విడత ఎన్నికల్లో భాగంగా అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదల కానుండగా, అక్టోబర్ 23న ఎన్నికలను నిర్వహించనున్నారు. 10 మండలాల పరిధిలోని 10 జెడ్పీటిసి, 84 ఎంపిటిసి స్థానాలకు 220 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నారు. మొదటి విడతలో ఆలేరు మండలంలో 7, రాజాపేటలో 11, యాదగిరిగుట్ట మండలంలో 9, మోటకొండూరు మండలంలో 7, అడ్డగూడూరు మండలంలో 7, మోత్కూరు మండంలో 5, బొమ్మలరామారం మండలంలో 11, తుర్కపల్లి మండలంలో 10, ఆత్మకూర్‌లో 8, గుండాల మండలంలో 9 ఎంపిటిసి స్థానాల చొప్పున, ఆయా మండలాల జెడ్పీటిసి స్థానాలకు పోలింగ్ జరుగనుంది. రెండో విడత ఎన్నికలను అక్టోబర్ 27న పోలింగ్ నిర్వహించనున్నారు. రెండో విడతల పోలింగ్‌లో భువనగిరి మండలంలో 13, బీబీనగర్‌లో 14, రామన్నపేటలో 15, వలిగొండ మండలంలో 17, చౌటుప్పల్ మండలంలో 12, పోచంపల్లిలో 10, సంస్థాన్‌నారాయణపురం మండలంలో 13 చొప్పున ఎంపిటిసి స్థానాలకు ఎన్నిరకలను నిర్వహించనున్నారు. వీటితో పాటు ఆయా మండలాల్లోని 7 జెడ్పీటిసి స్థానాలకు ఎన్నికలను నిర్వహించనున్నారు.

**ఎన్నికల షెడ్యూల్ ఇలా..**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణలో భాగంగా తొలి విడత ఎంపిటిసి, జెడ్పీటిసి స్థానాలకు అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే రోజు నుంచి అక్టోబర్ 11 వరకు నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 12న నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం చెల్లుబాటు అయ్యిన అభ్యర్థుల జాబితాను విదల చేయనున్నారు. 13న అభ్యంతరాల స్వీకరణ, 14న స్క్రూట్నీ, అక్టోబర్ 15న నామినేషన్ల ఉప సంహరణ, అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తారు. అదే నెల 23న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 11న ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు.

**రెండో విడతలో..**

రెండో విడత ఎంపిటిసి, జెడ్పీటిసి స్థానాలకు అక్టోబర్ 13న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే రోజు నుంచి అక్టోబర్ 15 వరకు నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 16న నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం చెల్లుబాటు అయ్యిన అభ్యర్థుల జాబితాను విదల చేయనున్నారు. 17న అభ్యంతరాల స్వీకరణ, 18న స్క్రూట్నీ, అక్టోబర్ 19న నామినేషన్ల ఉప సంహరణ, అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తారు. అక్టోబర్ 27న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 11న ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు.

**గ్రామ పంచాయతీలు..**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణలో భాగంగా మొదటి విడత నోటిఫికేషన్ అక్టోబర్ 17 వెలువడుతుంది. తొలి విడత ఐదు మండలాల పరిధిలోని 150 గ్రామ పంచాయతీలు, 1332 వార్డులకు అక్టోబర్ 31న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు. తొలి విడతలో భువనగిరి మండలంలో 34, పోచంపల్లి మండలంలో 21, బీబీనగర్ మండలంలో 34, వలిగొండలో 37, రామన్నపేట మండలంలో 24 గ్రామ పంచాయతీలకు పోలింగ్ నిర్వహించనున్నారు. రెండో విడతలో అక్టోబర్ 21న నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఇందులో నవంబర్ 4న ఎన్నికలను నిర్వహించనున్నారు. ఇందులో చౌటుప్పల్‌లో 26, నారాయణపురంలో 31, అడ్డగూడూరులో 17, మోత్కూరులో 10, గుండాలలో 20, ఆత్మకూర్(ఎం) మండలంలో 23 గ్రామ పంచాయతీల చొప్పున 1108 వార్డులకు ఎన్నికలను నిర్వహించనున్నారు. మూడో విడతలో ఆలేరు మండలంలో 16, రాజాపేటలో 23, యాదగిరిగుట్టలో 23, మోటకొండూరులో 20, బొమ్మలరామారంలో 35, తుర్కపల్లిలో 33 చొప్పున మొత్తం 150 గ్రామ పంచాయతీలకు, 1264 వార్డులకు ఎన్నికలను నిర్వహించనున్నారు.

**గ్రామ పంచాయతీల ఎన్నికల షెడ్యూల్ ఇలా..**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత ఎన్నికల నిర్వాహణ కోసం అక్టోబర్ 17న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే రోజు నుంచి అక్టోబర్ 19 వరకు నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 20న నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం చెల్లుబాటు అయ్యిన అభ్యర్థుల జాబితాను విదల చేయనున్నారు. 21న అభ్యంతరాల స్వీకరణ, 22న స్క్రూట్నీ, అక్టోబర్ 23న నామినేషన్ల ఉప సంహరణ, అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తారు. అక్టోబర్ 31న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించానున్నారు.

**రెండో విడత..**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో విడత ఎన్నికల నిర్వాహణ కోసం అక్టోబర్ 21న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే రోజు నుంచి అక్టోబర్ 23 వరకు నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 24న నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం చెల్లుబాటు అయ్యిన అభ్యర్థుల జాబితాను విదల చేయనున్నారు. 25న అభ్యంతరాల స్వీకరణ, 26న స్క్రూట్నీ, అక్టోబర్ 27న నామినేషన్ల ఉప సంహరణ, అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తారు. నవంబర్ 4న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించానున్నారు.

**మూడో విడత..**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడో విడత ఎన్నికల నిర్వాహణ కోసం అక్టోబర్ 25న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే రోజు నుంచి అక్టోబర్ 27 వరకు నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 28న నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం చెల్లుబాటు అయ్యిన అభ్యర్థుల జాబితాను విదల చేయనున్నారు. 29న అభ్యంతరాల స్వీకరణ, 30న స్క్రూట్నీ, అక్టోబర్ 31న నామినేషన్ల ఉప సంహరణ, అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తారు. నవంబర్ 8న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించానున్నారు.

## సరస్వతి స్వరూపిణికి ప్రత్యేక పూజలు

*యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :*

శ్రీ లక్ష్మీ ౖ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రోత్స వాల సందర్భంగా 8వ, రోజు శ్రీ సరస్వతి దేవీగా అమ్మవారుగా భక్తులకు దర్శనం ఇచ్చారు.సోమవారం ఉదయం ప్రాతఃకాల పూజ అర్చనలు ,పారాయణాలు ,శ్రీదేవీ మూల మంత్ర జపం ...మధ్యాహ్నం శ్రీదేవి చతుషష్టి ఉపచార పూజ , నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వినియోగం జరిపారు.సాయంకాలం నవావరణ పూజ, చతుషష్టి ఉపచార పూజ, సహస్రనామార్చనలు, మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ స్వరూప సువాసిని పూజ, మంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగం చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు, పురోహితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ..

*ప్రభాతవార్త - భువనగిరి/నడిగూడెం(సూర్యాపేట)*

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రంగురంగుల పూలను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ భాజా భజంత్రీలు నడుమ కోలాటాలు, భజనలు చేస్తూ బతుకమ్మ లను బతుకమ్మ ప్రాంగణాలకు చేర్చారు. మహిళలంతా ఒక్కచోట చేరి ఉయ్యాలలు ఊగుతున్న దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదుపరి బతుకమ్మల నిమజ్జనం కొరకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్లను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి సద్దుల బతుకమ్మ

*గంగారం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

గంగారం మండలం లోని గ్రామ గ్రామన సద్దుల బతుకమ్మ ఉత్సవాలు అంబరాన్ని అంటుకున్నాయి అన్ని ప్రాంతాలు బతుకమ్మ పాటలతో హోరెత్తిపోయాయి మహిళలు ఆనందోత్సవల మధ్య సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాల్లో మునిగితెలరు ఆటపాటలతో కోలాటల నృత్యాలతో ఊర్లన్నీ సందడి చేశారు ప్రతి ఇంటా ఆడపడుచులు అందరూ తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి గౌరమ్మ పూజలు చేసి సాయంత్రం వేళ గ్రామాల్లో లైటింగ్ తో ఏర్పాటు చేసిన చెరువుల దగ్గర్లో చేరుకొని తెలంగాణ సంప్రదాయ పండుగలలో జరుపుకునే సద్దుల బతుకమ్మ దగ్గర డి జె సౌండ్స్ తో పలు రకాల బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఆడపడుచులు నృత్యాలు చేశారు

## కాత్యాయనిదేవి అవతారంలో దుర్గా మాత

## నవ దుర్గల రూపంలో అలరించిన చిన్నారులు

*ధర్మసాగర్ సెప్టెంబర్25( ప్రభాత వార్త):*

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామంలో దేవి నవరాత్రులను పురస్కరించుకుని ఎలుకుర్తి గ్రామంలోని శివాలయ ఆవరణలో గుండు రాజుకుమార్ అధ్యక్షతన దుర్గామాతను ఏర్పాటు చేశారు.4 వ రోజైన గురువారం దుర్గాదేవి నవ అవతారాలలో ఒకటైన కాత్యాయని దేవి అవతారంలోఅలంకరణ చేసి శివాలయ అర్చకులు కొలనుపాక మహేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురు చిన్నారులు అమ్మవారి రూపంగా నవ అవతారాలలో భక్తులను కనువిందు చేశారు.ఈ కార్యక్రమంలో ఎలుకుర్తి గ్రామంలోనీ మాతలు దేవీ పరమ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

*కలెక్టర్ ఎం.హనుమంతరావు*

భువనగిరి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

ప్రజావాణిలో వచ్చే ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యల పరిష్కారా నిమిత్తం వచ్చిన లబ్ధిదారుల నుంచి ఆర్జీలను స్వీకరించారు .ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజావాణిలో మొత్తం 31 అర్జీలు స్వీకరించ గా,వాటిలో రెవెన్యూ శాఖకు 25, జిల్లా పంచాయతీ, మున్సిపాలిటీ, సర్వే ల్యాండ్, హౌసింగ్, వైద్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఆర్జీలను లబ్ధిదారుల నుంచి స్వీకరించారు.కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ ప్రజావాణి అనేది ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ముఖ్యమైన వేదికన ని, అధికారులు ప్రతి అర్జీని సీరియస్‌గా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని" ఆదేశించారు.జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల కలెక్టర్ ఏ.భాస్కరరావు ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్‌తో పాటు పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

ఒక్కరికి తీవ్ర గాయాలు.....

పండగ పూట తండాలో విషాద ఛాయలు....

ప్రమాదాలకు నిలయంగా మారిన సాగర్ హైవే



**చింతపల్లి సెప్టెంబర్ 29 ప్రభాత వార్త:** నాగార్జునసాగర్ హైదరాబాద్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామ సమీపంలో సోమవారం చింతపల్లి నుండి మల్లేపల్లి వైపు ప్రయాణిస్తున్న ఆటో ను మల్లేపల్లి నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురి యువకులలో ముగ్గురు యువకులు రత్లావత్ వినోద్ (26), రాత్లావత్ భాస్కర్ (28), సపావట్ రవి (28) అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడైన జరుపుల కృష్ణకు తీవ్ర



గాయాలడంతో చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై తెలిపారు. కాగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యువకులు వినోద్, భాస్కర్లది దేవరకొండ మండలం మట్టికతండా, వద్యతండా గ్రామానికి చెందినవారు.మృతి చెందిన మరో యువకుడైన రవి, గాయాలపాలైన కృష్ణ దేవరకొండ మండలం జరుపుల తండా గ్రామానికి చెందిన వారని ఎస్ఐ తెలిపారు. మృతులు దసరా పండుగ సందర్భంగా ఆటోలో సరుకుల కోసం చింతపల్లికి వెళ్లి తిరిగి తన సొంత గ్రామాలకు వెళ్తున్న సందర్భంలో రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఎస్సై తెలిపారు. మృతి చెందిన యువకులంతా అవివాహితులు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు వినోద్ తండ్రి రత్లావత్ బజ్జు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రామ్మూర్తి తెలిపారు. దసరా పండుగ వేల రోడ్డు ప్రమాదంలో యువకులు మృతి చెందడంతో ఆయా గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల బంధువులు రోధించిన తీరు చూపరులను కంటతడి పెట్టించాయి.

## నేరాలు-దారుణాలు

### మోటర్ సైకిల్ అదుపుతప్పి గుంతలో పడి వ్యక్తి మృతి

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** మోటార్ సైకిల్ అదుపుతప్పి బస్వాపురం కెనాల్లో భాగంగా తవ్వుతున్న కాల్వలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి పట్టణం పెద్దవాడకు చెందిన కడారి రమేష్(55) వృత్తిలో భాగంగా తాపీ మేస్త్రి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం రాత్రి తన మోటార్ సైకిల్ పై భువనగిరికి వెళుతున్న సమయంలో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై నూతనంగా నిర్మిస్తున్న కాలువలో పడి మృతి చెందిన విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకి తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

## పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

జిల్లా ప్రజలందరికీ పోలీసు శాఖ తరుపున బతుకమ్మ ,

దసరా శుభాకాంక్షలు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్





**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 29:** సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు ఏఎస్పి మోనిక ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ వివిధ రకాల పూలతో బతుకమ్మను అద్భుతంగా పేర్చి బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం సంతోష కరమన్నారు. పది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం మహిళలకు ఎంతో అద్భుతమైన అనుభూతిని ఇస్తుందన్నారు. మహిళలంతా ఒక్కచోట చేరి బతుకమ్మ పండుగ ఉత్సాహంగా జరుపుకోవడం వారిలో చైతన్యాన్ని పెంపొం దిచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి పోలీస్ శాఖ తరుపున బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి, సిఐలు రాము, మహా లక్ష్మయ్య, రఘువీర్ రెడ్డి, ఆర్.ఐలు సంతోష్, శ్రీను, సూరప్ప నాయుడు, హరిబాబు, మహిళా యస్ఐలు శ్రావణి, మోనిక, విజయబాయి, డీపీఓ మహిళా సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి బతుకమ్మ ఉత్సవాలు విజయవంతం

భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ..

రెడ్డి జాగృతి అధ్యక్షులు మందడి సంధ్యారెడ్డి



**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 29 :** జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఈనెల 25వ తేదీన రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను మహిళలంతా ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసినందుకు రెడ్డి జాగృతి నల్లగొండ అధ్యక్షురాలు మందడి సంధ్య రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. బతుకమ్మ ఉత్సవాల కంటే ముందు 15 రోజులపాటు పట్టణంలోని ప్రతి వార్డులో తిరిగి ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి బతుకమ్మ ఉత్సవాలకు ఆహ్వానించమన్నారు. రెడ్డి జాగృతి వ్యవస్థాపకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉత్సవాలను విజయవంతం చేశామని రానున్న రోజుల్లో కూడా రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజాసంక్షేమం కోసం పాటుపడతామన్నారు. తెలంగాణ లో బతుకమ్మ ఉత్సవాలకు సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టిన పేరుని గుర్తు చేశారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి అధ్యక్షులు సైదిరెడ్డి, నాగలక్ష్మి, కవిత, జ్యోతి, సరళ, కోమటిరెడ్డి అరుణ, కోట్ల అశోక్ రెడ్డి, బుచ్చిరెడ్డి, తదితరులున్నారు.

## శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో అన్నదానం

ప్రసాద వితరసరస్వతి అవతారంలో దుర్గామాత దర్శనం



**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** నల్గొండ మండలం ఖాజీ రామారంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవా లయంలో శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనం తరం అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ.. సరస్వతి దేవి అమ్మవారిని పూజించడంతో జ్ఞానము, వివేకము సంక్రమిస్తాయని, అమ్మవారి కృపతో ఉన్నత చదువుల్లో రాణిస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అన్నదాన వితరణ దాతలు, భక్తులు భవాని స్వాములు తదితరులు పాల్గొన్నారు

## సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ పాల్వాయి దంపతులు

**పెద్ద అడిశర్లపల్లి, 29 సెప్టెంబర్ ప్రభాతవార్త:**



పిఏపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న సద్దుల బతుకమ్మ వేడుకల్లో సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి, డాక్టర్ ప్రజ్ఞా రెడ్డి దంపతులు కుటుంబ సమేతం గా పాల్గొన్నారు, అనం తరం గ్రామ ప్రజలతో సమ్మకమై బతుకమ్మ వేడుకలో ఆటపాటల్లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతీక అని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చండీ బోనాల ఉత్సవాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 29**



శ్రీదేవి శరన్నవత్రి ఉత్సవల్లో భాగంగా అమ్మవారు 7వ రోజు చండి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా నార్కట్ పల్లి పట్టణంలోని శివాజీ నగర్ లోని ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ చండి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సకల శత్రువినాశిని అయిన చండీ రూపంలో అమ్మవారు లోకంలోని చెడుని హరింపజేసి అందరికీ సకల శుభాలు కలుగజేయాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో బద్దుల రాజేష్, నడింపల్లి ఉదయ్, నడింపల్లి శ్రవణ్ కుమార్, అమనగంటి అరుణ్,తెల్ల పూర్ణ చ్చందర్, అమనగంటి గోపినాథ్, చేదురు పల్లి ప్రవీణ్, దూదిమెట్ల శ్రవంతి, రాధారపు విజయలక్ష్మి, మంగమ్మ, దుబ్బాక అరుణ్, జెనిగె శివమని, రాకేష్, తారున్ తదితరులు పాల్గొన్నారు.

### రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది

నా పేరు గుగులోతు జాను తండ్రి రాజ్యా, నక్కగూడెంగ్రామం, చింతలపాలెం మండలం, సూర్యాపేట జిల్లా, చింత్రియాల గ్రామం నుండి చింతలపాలెంకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా 979/2020 రిజిస్ట్రేషన్ నెంబర్ గల డాక్యుమెంట్ పోయినది. దొరికినవారు నెంబర్ 8074222526, 9553198716 సంప్రదించగలరు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సామాజిక శ్రేయస్సు

**కోదాడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజ శ్రేయస్సు పెరుగుతుందని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మాజీసర్పంచి ఎమ్మెల్యే ఎర్నేని వెంకటరత్నంబాబు కుసుమ దంపతులు అన్నారు. సోమవారం స్థానిక కోదండ రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి ఎర్ర భారతమ్మ, శ్రీ నాగు బండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఏడాది అన్నదానం నిర్వహిస్తున్న దాతలను అభినందించారు. కాగా సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు యర్రా శ్రీనివాసరావు, యర్రా చంద్రశేఖర్, బిక్కుమళ్ళ నాగభూషణరావు, యర్రా



వశిష్ఠ, నాగుబండి రంగా, పైడిమర్రి నారాయణరావు, పైడిమర్రి వెంకటనారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు, మహంకాళి సత్యనారాయణ, గరిణె శ్రీధర్, యాద సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నవదుర్గా యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో 15 అడుగుల ఎత్తైన బతుకమ్మ

**అనంతగిరి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో సీతయ్యనగర్ ఘనంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం బతుకమ్మ ఆఖరు రోజు సందర్భంగా నవదుర్గా యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో 70క్వింటాలతో రకరకాల పూలతో 15 అడుగుల ఎత్తైన భారీ బతుకమ్మను సిద్ధం చేసి బతుకమ్మను ప్రతిష్ఠించి దుర్గా మాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం గ్రామంలో ఆయా విధుల గుండా బతుకమ్మ పాటలతో ఊరేగింపు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. అంతా ఒక్కచోటచేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు. కోలాటాలు, బతుకమ్మ పాటలతో మార్మోగింది. ఆనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫ్రెండ్స్ సభ్యులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు

**మునగాల ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



శ్రీ సరస్వతి దేవి అవతారం లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని కనకదుర్గ దేవాలయంలో అమ్మవారికి ఎనిమిదవ రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు కోరినకోరికలు తీర్చే కనకదుర్గమ్మ వారికి ప్రతి ఒక్కరు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవాలని ఆలయ అర్చకులు కందాల. శ్రీనివాస చార్యులు తెలిపారు. గురువారం సాయంత్రం మునగాల లో ప్రభ బండ్ల కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల గుండా అమ్మవారికి పూజలు అందించనున్నట్లు తెలిపారు. శుక్రవారంరోజు కనకదుర్గమ్మ జాతర నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## మహా అన్నదానం

**నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెంలో యాదవ బజారులో శరన్నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి. సోమవారము అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. పలువురు దంపతులు పీటలపై కూర్చోగా పూజలు చేపట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పూజల అనంతరం శ్రీమహాకాళి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## గ్రూప్ 2లో ఉద్యోగం సాధించిన వెన్నెల

**నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు. మండలంలో ని చాకిరాల గ్రామానికి చెందిన బి. వెన్నెల గ్రూప్ 2 పరీక్షల్లో ప్రతిభను చాటి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ) గా ఉద్యోగం సాధించింది. జనరల్ అడ్మిని స్ట్రేషన్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించి అనుకున్న లక్ష్యాన్ని సాధించింది. ఒకటో తరగతి నుంచి ఆరవ తరగతి వరకు నడిగూడెం శ్రీసాయి పబ్లిక్ స్కూల్లో చదువుకుంది. ఏడవ తరగతి నుంచి పదవతరగతి వరకు శ్రీ వైష్ణవి కాన్సెప్ట్ స్కూల్ కోదాడలో చదువుకుంది. ఇంటర్మీడియట్ నారాయణ జూనియర్ కాలేజీలో పూర్తి చేసింది. బీటెక్ నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, హైదరాబాదులో పూర్తి చేశారు. తల్లిదండ్రుల, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, విద్యనేర్పిన గురువులు, స్నేహితుల సూచనలు సలహాల మేరకు పట్టుదలతో చదివి గ్రూప్2 లో ఉద్యోగం సాధించినట్లు వెన్నెల తెలిపారు. 388 ర్యాంకు సాధించి ఏ ఎస్ ఓ గా సెలెక్ట్ అయ్యింది. వెన్నెల ఉద్యోగం సాధించడం పట్ల ఆమెను గ్రామస్తులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎన్నికల కోడ్ నియమాలకు లోబడి నడుచుకోవాలి

**మునగాల ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



గ్రామాల్లో ఎన్నికల కోడ్ నియమ నిబంధనలకు లోబడి నేర్చుకోవాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల కోడ్ ను ఉద్దేశించి గ్రామాల్లో అన్ని పార్టీల నాయకుల విగ్రహాలకు కోడ్ నియమాల తో మూయబడినట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించరాదన్నారు. వ్యక్తిగతంగా మతపరంగా పార్టీలపరంగా దూషించుకోవద్దన్నారు. ప్రజలందరూ అధికారులకు సహకరించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా కృషి చేయాలన్నారు.

## దుర్గామాత అనుగ్రహం అందరిపై ఉండాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



దుర్గామాత అనుగ్రహం అందరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రత్నవరం మాజీ సర్పంచ్ పగడాల పద్మా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రత్నవరం గ్రామంలో శరన్నవరాత్రుల కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఆమె మాట్లాడారు. దుర్గామాతను పూజించడంతో కష్టాలన్నీ తొలగిపోతాయని కోరిన కోరికలు నెరవేరుతాయి అన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో అన్నదానం నిర్వహించగా పెద్ద ఎత్తున ప్రజలు అన్నదానంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. దేవీ నవరాత్రుల సందర్భంగా అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని ఎంతో పుణ్యం కలుగుతుందని పగడాల పద్మా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పగడాల వెంకటరామిరెడ్డి సుకన్యల కుమారుడు, కోడలు శ్రీకాంత్‌రెడ్డి అదే విధంగా రామిని వెంకట్ రెడ్డి, రజిత, సోమ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## ప్రత్యేక పూజల నిర్వహణ

**నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



మండలంలోని సిరిపురంలో శ్రీ కోదండరామస్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం దుర్గామాత చదువుల తల్లి సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. విద్యార్థులుతమ పుస్తకాలను అమ్మవారి పాదాల వద్ద ఉంచి పూజించారు. అమ్మవారిని భక్తితో పూజించడం ద్వారా విద్య, కళలు, సంగీతం వంటి జ్ఞానాన్ని పొందుతారని పూజారులు వేదాంతం చక్రధరాచార్యులు, సాయి కృష్ణమాచార్యులు భక్తులకు వివరించారు. అమ్మవారికి పాయసం, పెసరట్టు, వడపప్పు, దద్దోజనం, బెల్లం పొంగలి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చోగా పూజ కార్యక్రమాలు చేపట్టారు. పూజా కార్యక్రమంలో భవాని దీక్ష స్వాములు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ , సర్వేయర్ ను సన్మానించిన నూతన సర్వేయర్లు

**మునగాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



నూతన సర్వేయర్ గా శిక్షణ పొంది శిక్షణ పూర్తి కావడంతో తాసిల్దార్ సరిత సీనియర్ సర్వేర్ శిక్షణ నిర్వాహకులు సరిత ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్వేయర్ సరిత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణను పూర్తి చేసుకొని సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేయర్ల పూర్తిస్థాయిలో గ్రామాలలో భూముల కొలతల విషయంలో పూర్తిస్థాయిలో వారి వారి సేవలను రైతులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న లైసెన్సుడు సర్వేయర్లు ఈట ప్రశాంత్, గోపీనాథ్ రెడ్డి, వంశీ, శ్రీశైలం, నరేష్, రాజేష్, సాయి తేజ, రాజేష్, అక్షయ్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## కంపచెట్లు తొలగింపు

**నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



మండలంలోని సిరిపురం గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా కంప చెట్లు గుబురుగా పెరిగాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక మూల మలుపుల వద్ద ఢీ కొట్టుకునే పరిస్థితి నెలకొంది. అసలే ఇరుకు రహదారి కావడంతో ప్రయాణము ప్రాణాంతకంగా మారింది. దీంతో పంచాయతీ కార్యదర్శి రాంపల్లి సతీష్ ప్రత్యేక చొరవ చూపి గ్రామపంచాయతీ సిబ్బందితో రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించేలా చర్యలు తీసుకోవడంతో ఇబ్బందులు తొలిగాయి. సోమవారం సిబ్బంది మూల మలుపుల వద్ద కంపచెట్లను పూర్తి స్థాయిలో తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అశోక్, సూర్యనారాయణ, గురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆధ్యాత్మికత భావన కలిగి ఉండాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

లోక కళ్యాణార్థం ప్రజలందరూ దైవ చింతన కలిగి ఉండి ఆధ్యాత్మిక భావనతో మెలగాలని ఎస్ఐ క్రైగూ రి నరేష్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహించుకునే దేవీ శరన్నవరాత్రుల మహోత్స వాలలో భాగంగా మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేస్తే సరస్వతి దేవి అవతారంలో భక్తులకు అభయమిచ్చిన దుర్గాదేవి ని దర్శించుకుని భవాని మాల ధారణ స్వాములతో కలిసిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో శాంతి భద్రతలకు ఎలాంటి విఘా థం కలగకుండా అందరూ ఆనందోత్స వాల



మధ్య ఘనంగా నిర్వహించుకునేలా నిర్వాహకులు చూడాలన్నారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నదాన ప్రసాద విత రణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని రామాలయం వస్తే ఏర్పాటుచేసిన భవాని మాతకు స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలు



సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.... స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద మండల కేంద్రంలోని పలువురు మహిళలు రంగురంగులతో ప్రత్యేకంగా రూపొందించిన సద్దుల బతుకమ్మ వేడుకలను ఆనందాల మధ్య సంప్రదాయబ ద్ధంగా నిర్వహించారు.




## గ్రూప్ I లో సత్తా చాటిన శ్రీ ప్రియ.

త్రిపురారం. ప్రభాతవార్త:



జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ప్రత్యేకమైన ప్రణాళికతో కార్యాచరణ రూపొందించుకొని ఎలాంటి శిక్షణ లేకుండా మొదటి ప్రయత్నంలోనే గ్రూపు 1 ఫలితాల్లో సత్తా చాటిన భూక్య శ్రీ ప్రియ అందరికీ ఆదర్శనీయమని పలువురు ప్రశంసించారు. మిర్యాలగూడ పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యూడీసీగా పనిచేస్తున్న భూక్య సోమ్లా నాయక్ సాంఘిక సంక్షేమ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నీలావతి దంపతుల చిన్న కుమార్తె అయిన శ్రీ ప్రియ మొదటి నుండి చదువులో చురుకుతనంగా ఉంటూ ప్రాథమిక విద్య నుండి డిగ్రీ వరకు వివిధ పాఠశాల విద్యనభ్యసించిన ఆమె తమిళనాడులోని ఎన్ఐటి తిరుచునాపల్లి ప్రవేశం పొంది ప్రస్తుతం ముంబైలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా పనిచేస్తూ గ్రూప్స్ సాధించాలని లక్ష్యంతో ఎలాంటి శిక్షణ లేకుండా స్వశక్తితో నోట్స్ ప్రిపేర్ చేసుకొని ప్రణాళిక బద్ధంగా గ్రూప్స్ ఫలితాలు సాధనలో తొలి ప్రయత్నం లోనే మంచి ర్యాంకు సాధించి ఎంపీడీవో గా ఉద్యోగం సంపాదించారు. చిన్న వయసులోనే గ్రూప్ వన్ లో మంచి ర్యాంకు సాధించి ఎంపీడీవో గా మల్టీ జోన్లో నియమితులైన ఆమెను పలువురు అభినందించారు.



## భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత



పెద్దకూర, సెప్టెంబర్ 29.

భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. సోమవారం దుర్గాదేవి శరన్న నవరాత్రుల సందర్భంగా మండల కేంద్ర ంలో దుర్గ కాలనీ దుర్గ మాత వద్ద మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దుర్గా మాత వద్ద భక్తులు ఎంతో నిష్టతో పూజలు చేయాలన్నారు. పండుగలు హిందూ సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. అన్నదాతలు జానారెడ్డి, బొడ్డు లింగయ్య, ఈద వెంకటేష్ లు ఉన్నారు. ఈ కార్యక్రమం లో భగవాన్ నాయక్,, వెంకటయ్య, కర్నాటి జాన్ రెడ్డి, కోమల్ల శ్రీరాములు, కోమల్ల నాగార్జున, కమిటీ సభ్యులు బాల గౌడ్, ఊరే వెంకన్న,, ఐ. వెంకటయ్య, నరహరి, సత్యం గౌడ్, నరసింహా, సతీష్, కోళ్ల సైదులు, వెంకటేష్, జగదీష్, సన్నీ, విక్రమ్, రాజు, పిల్లి లక్ష్మయ్య నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ మున్సిపా లిటీ ఆధ్వర్యం లో సోమవారం పట్టణంలోని 20 వ వార్డు లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలో భాగంగా ప్రధాన రహదారి కి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారం తో పాటు కంపచెట్లు పిచ్చి మొక్కలు తొలగించడం తోపాటు డ్రైనేజీ పూడిక తీసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా చెత్తను మొత్తం డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, పర్యావరణ ఇంజ నీర్ రాజశేఖర్, సానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## రసవత్తరంగా సాగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

గరిడేపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వెల్దండ గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు సోమవారం రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలలో పలు గ్రామాల నుండి వచ్చిన జట్లు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించా రు. పోటీలలో ప్రథమ బహుమతి ఆలగడప జట్టు రూ. 25,016, ద్వితీయ చీదెళ్ల జట్టు రూ. 20,016, తృతీయ బహుమతి బేతవోలు జట్టు రూ.15,016, చతుర్ధ బహుమతి వెలుదండ జట్టు రూ. 10,016 లు గెలుపొందగా నిర్వాహకులు ఆయా జట్లకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పిఓ డ్యూటీ ఉన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ

పెద్దవూర, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్లో ప్రిసైడింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఉంటుందని సోమవారం ఎంపీడీవో ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 9:00 గంటలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి గా ఉత్తర్వులు పొందిన వారందరూ హాజరు కావాలని కోరారు కావున అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

## పెద్దవూరలో ఘనంగా సద్దుల బతుకమ్మ





పెద్దవూర, సెప్టెంబర్ 29 ప్రభాత వార్త

సద్దుల బతుకమ్మ పండుగను మండలంలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలను సేకరించి అందంగా బతుకమ్మలను





పేర్చారు. నూతన వస్త్రాలు ధరించిన మహిళలు బతుకమ్మలను చేతపట్టీ ప్రదర్శనగా వెళ్లి రామాలయం వద్ద పెట్టి ఆడి నిమజ్జనం చేశారు.

## యూట్యూబ్ లో చదివి..... గ్రూప్ 2 కొట్టి...

..గరిడేపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :



గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన రెడ్డ పంగ రాంబాబు గ్రూప్ 2లో ర్యాంక్ సాధించి ఏ ఎస్ ఓ గా ఉద్యోగం పొందాడు. పొనుగోడు గ్రామానికి చెందిన రాంబాబు కేవలం ఇంటి వద్ద యు ట్యూబ్ వీడియోల ద్వారా శిక్షణ పొంది ఈ ఘనత సాధించాడు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పొనుగోడు లోని ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఇంటర్మీడియట్ సూర్యాపేటలో, డిగ్రీ మిర్యాలగూడలో చదివినట్లు రాంబాబు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన తాను కోచింగ్ వెళ్లే ఆర్థిక స్తోమత లేక కేవలం సెల్ఫోన్ లో యూట్యూబ్లో వచ్చే వీడియోల ద్వారా పట్టుదలతో శిక్షణ పొంది గ్రూప్ 2లో ర్యాంకును పొందినట్లు తెలిపారు. గ్రూప్ 2 ద్వారా రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా ఉద్యోగం పొందినట్లు రాంబాబు వివరించారు. రాంబాబు ఈ ఘనత సాధించడం పట్ల గ్రామస్తులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## సరస్వతి దేవి అవతారంలో కనకదుర్గమ్మ

నిడమనూరు ప్రభాతవా సెప్టెంబర్29

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో దసరా ఉత్స వాల్లో భాగంగా సోమవారం రోజు సరస్వతీదేవి అవతారంలో కనకదుర్గమ్మను అలంకరించారు. దుర్గమ్మ భక్తులు అనేకమంది పూజల్లో పాల్గొన్నారు. దుర్గమ్మను లైట్లతో కాంతులతో వెదజల్లేటట్లు ఏర్పాటు చేశారు. మహిళలు అమ్మవారి ముందల పెట్టి భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పాటలు పాడి ఘనంగా బతుకమ్మలను చెరువుల్లో, కాలువలలో వదిలారు. ఈ కార్యక్రమంలో కోమటి మణెమ్మ, సంధ్య, పద్మ, శాంతాబాయి, పెండం పద్మ, వాసంతి, జాజం భాస్కర్ అమ్మ,, సువర్ణ,, నాగలక్షి మ్మ,, జయమ్మ, పద్మ పాల్గొన్నారు.

## పులిచెర్ల సర్పంచ్ స్థానానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని వినతి



పెద్దవూర సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

పులిచెర్ల గ్రామపంచాయతీకి సర్పంచ్ స్థానానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని మండల ఎంపీడీవో ఉమాదేవికి సోమవారం వినతిని అందజేశారు. గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పడిన నుండి ఇప్పటివరకు మన గ్రామంలో అన్ని సామాజిక వర్గాలకు సర్పంచ్ గా అవకాశం దక్కిందని వినతిలో పేర్కొన్నారు. ఒక్క ఎస్సీ సామాజిక వర్గానికి ఈసారైనా ఎస్సీ రిజర్వేషన్ వస్తుందని ఆశించాము. కానీ ఓటర్ లిస్టులో జరిగిన తప్పుల వల్ల ఎస్ టీ ఓటర్లను పులిచర్ల గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్ లో ఉంచడం వలన రొటేషన్ ప్రకారం ఎస్సీకి కేటాయించవలసిన రిజర్వేషన్ ఎస్ టీ కి

# గంజాయి,డ్రగ్స్ రహిత సమాజంకోసం జనచైతన్య బైక్ యాత్ర

**కొండమల్లేపల్లి,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):**
గంజాయి,డ్రగ్స్ రహిత సమాజంకోసం సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ రాష్ట్రవ్యాప్త జనచైతన్య బైక్ యాత్ర చేపట్టారు. ప్రజలను చైతన్యం చేస్తూ, మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాలు తీసుకోవడంవల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తున్నట్లు ప్రభాకర్ తెలిపారు.ఈ యాత్ర లో భాగంగా సోమవారం ఆయన కొండమల్లేపల్లి పట్టణం చేరుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ప్రభాకర్ మాట్లాడుతూ సుమారు 1400 కి.మీ.లు వివిధ



జిల్లాల్లో పర్యటిస్తూ, మాదకద్రవ్యాలు,గంజాయి,డ్రగ్స్ వంటివాటివల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వివిధ ప్రదేశాలలో గంజాయి,డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి "నో డ్రగ్స్..సేవ్ లైఫ్ అంటూ యువతకు పిలుపు నిచ్చారు.యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికా బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని, తల్లిదండ్రులకు,గురువులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.

## దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**గట్టుప్పల్: (ప్రభాతవార్త 29**
అక్టోబర్ 3న గట్టుప్పల్‌లో జరగబోయే దసరా ఉత్సవాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలిజు భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నిలిజు భాస్కర్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ, గట్టుప్పల్ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో దసరా మహోత్సవాలను నిర్వహిస్తున్నారని, ఎమ్మెల్యే హాజరుతో ఉత్సవాలకు మరింత విశిష్టత చేకూరుతుందని తెలిపారు.

## దసరా ఉత్సవాలకు సిఐకి ప్రత్యేక అహ్వానం



**చండూరు,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):**
అక్టోబర్ 3న గట్టుప్పల్‌లో జరుగబోయే దసరా ఉత్సవాలకు చండూరు సిఐ ఆదిరెడ్డిని ఈఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ ప్రత్యేకంగా అహ్వానించారు.సోమవారం సిఐ ఆదిరెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు.

## పానుగోడు లో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

**గరిడేపల్లి, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక చెరువు వద్ద ఉన్న ఖాళీ స్థలంలో ఈ విగ్రహాన్ని నెలకొల్పారు. దసరా పండుగ సందర్భంగా నిర్వహించే బతుకమ్మ పండుగను పొనుగోడు గ్రామంలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తారు. బతుకమ్మలను పూజల అనంతరం గ్రామంలోని ఈ చెరువులో వదులుతారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5 లక్షల తో బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చెరువులో బతుకమ్మని వదిలి వేసేందుకు వచ్చే మహిళలందరికీ బతుకమ్మని ఎత్తుకొని నిలబడి ఉన్న ఈ విగ్రహం ఆకట్టుకునే విధంగా ఉంది. బతుకమ్మను నీటిలో వదిలి వేసేందుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువు వద్ద మెట్లను కూడా నిర్మించారు. ఈ మెట్లకు ఇరువైపులా సైడ్ వాల్స్ ని కూడా మహిళలు పట్టుకునేందుకు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో ఎక్కడా లేనివిధంగా బతుకమ్మను ఎత్తుకుని ఉన్న విగ్రహాన్ని పొనుగోడు గ్రామంలో ఏర్పాటు చేయటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సంస్కృతి,సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బతుకమ్మ పండుగ



**చింతపల్లి,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):**
తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బతుకమ్మ పండుగని,ఆనందం ఐక్యతల సమ్మేళనం,తెలంగాణ ఆడబిడ్డల పూల సంబురం ఈ బతకమ్మ పండుగ వేడుక అని నల్లగొండజిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాడింగ్‌కమిటీ మాజీ చైర్మన్,చింతపల్లి మాజీ జెడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు.సోమవారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంవద్ద సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి...



**చింతపల్లి,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):**
ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని,ఆధ్యాత్మిక భావనలను పెంపొందించుకోవాలని నల్లగొండజిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండిగ్ కమిటీ మాజీ చైర్మన్,చింతపల్లి మాజీ జెడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు.సోమవారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలోగల ముత్యాలమ్మ,పెద్దమ్మతల్లి దేవాలయాలలో ఘనంగా అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని,పండుగలు,ఉత్సవాలు ప్రజలలో ఐక్యతను పెంచుతాయని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని అన్నారు. ప్రజలందరూ ముత్యాలమ్మ, పెద్దమ్మతల్లి కృపతో సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని,అమ్మవారి దయ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దెంది వినోదమ్మ జంగారెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు నక్కనమోని పరమేష్, సిమ్మల కృష్ణయాదవ్, అనంతుల శ్రీకాంత్,నక్కనమోని లక్ష్మణ్,నక్కనమోని మల్లేష్,శివర్ల శ్రీను,వరికుప్పల శివ,అల్వాల జంగయ్య, పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో జాప్యం

**నేడిగూడెం, (ప్రభాతవార్త):**
మండలంలోని రత్నవరం గ్రామం నుండి తెల్లబెల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతుంది. గత నాలుగు సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణము ముందుకు సాగడం లేదు. ఉన్న రోడ్డును తవ్వారు. కంకర తేలి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రహదారిపై పలుచోట్ల గుంటలు ఏర్పడ్డాయి. వాహనాలు గుంటల్లో గుద్దుకొని దెబ్బతింటున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు. ఈ రహదారి గుండా నిత్యం మండలంలోని వివిధ గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుండటంతో రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు.

# మునుగోడు వార్త

## చండూరులో రేషన్‌డీలర్ల బైక్ ర్యాలీ..



**చండూరు,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):**
చండూరు పట్టణంలో రేషన్ డీలర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం బైక్‌ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలలనుండి రేషన్‌డీలర్లకు రావాల్సి కమీషన్ రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బొమ్మరబోయిన వెంకటేశం,కొన్యాల వెంకటాచారి,సరిపల్లి రమేష్,పున్న సైదులు,గంట తులసయ్య,ఎండి ఖాదర్,తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు

**చండూరు రూరల్,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



చండూరు మండలంలోగల కొండాపురం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా సోమవారం సరస్వతీదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలను కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు గుణగంటి సత్తయ్య లక్ష్మమ్మ,గుణగంటి లింగస్వామి సంధ్య దంపతులు నిర్వహించారు.చదువులతల్లి అయిన సరస్వతీదేవిని తమ పిల్లలకు మంచి చదువు,జ్ఞానం రావాలని భక్తులు నమ్మకంతో సరస్వతిమాత అయిన దుర్గాదేవిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాలెం సంజయ్,పాలెం నిఖిల్‌కుమార్,వీరమల్ల రమేష్,బాలకృష్ణారెడ్డి,కె.ప్రమోద్, ఎ.సైదులుగౌడ్, బోయపల్లి మహేష్,భీమరాజు రవి,దొంతగాని స్వామి,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి సైకిల్ బహుకరణ

**చండూరు రూరల్,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



చండూరు మండలంలోగల గుండ్రపల్లి గ్రామానికి చెందిన కురుపాటి పరుశురాం చండూరు పట్టణంలోని మరియానికేతన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు.ప్రతి రోజు గుండ్రపల్లినుండి చండూరులోని పాఠశాలకు లిఫ్ట్‌ద్వారా వెళుతూ ఇబ్బంది పడుతున్నాడు. టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్‌రావ్‌రెడ్డి చేస్తున్నసేవలను సోషల్ మీడియాలో చూసిన విద్యార్థి పరుశురాం ఫోన్‌ద్వారా ఫౌండేషన్ చైర్మన్‌కు కుటుంబ ఆర్థిక పరిస్థితి,తన ఇబ్బందిని వివరించి సైకిల్ కావాలని అడగడంతో ,వెంటనే స్పందించిన ఆయన విద్యార్థి పరుపురామ్‌కు సోమవారం సైకిల్‌ను బహుకరించారు.అడిగినవెంటనే తనకు సైకిల్ అందించిన టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్‌రామ్‌రెడ్డికి బాలుడుతోపాటు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారులకు రాత సామాగ్రి పంపిణీ

**చిట్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**



స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుచున్నాయి. ఎనిమిదవ రోజు సోమవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా తెలుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ముఖ్య అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో చిన్నారులచే అక్షరాలు దిద్దించి సరస్వతి పూజ నిర్వహించారు. ఈ పూజ ద్వారా పిల్లలు చదువులో రాణించడానికి, ఏకాగ్రత పెరగడానికి, జ్ఞాపకశక్తి మెరుగవుతుందని అర్చకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, సహా అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, రేగొండ వేణుమాధవ్, రుద్రారపు జ్యోతి, కుమ్మరి దేవి, తడక కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## శేపూరి రవీందర్‌ని పరామర్శించిన జగదీష్ రెడ్డి

**చిట్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**




మాజీ జెడ్పిటిసి చేపూరి రవీందర్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న రవీందర్ ను మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరామర్శించారు. రవీందర్ ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, గోపగోని వెంకటనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, మందడి జనార్ధన్ రెడ్డి, రామగిరి జనార్ధన్ రావు, గౌస్, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డు కనకదుర్గ కాలనీలో అన్నదానం

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 29**





శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవములో భాగంగా నార్కట్పల్లిలో 13వ వార్డు కనకదుర్గ కాలనీలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం మరియు చండీ హోమం జరిపించినారు. తాడికొండ గిరిజన్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊశయ్య గౌడ్, ప్రారంభించి నారు. మొదట అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులు అన్నదాత తాటికొండ గిరిజన్ రెడ్డిని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వడ్డె భూపాల్ రెడ్డి, రేగట్టె నవీన్ రెడ్డి, వేముల నరసింహ, జాల సైదులు, మంజుల. పుల్లెంల శ్రీనివాస్, గడ్డం పశుపతి, బోడ శంకర్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాపార సముదాయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 29**



విజయ దశమి రోజున చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య ఏర్పాటు చేస్తున్న శ్రీ వేణుగోపాల స్వామి రెస్టారెంట్ మరియు వై ఎల్ లాడ్జ్, కన్వెన్షన్ హాల్ నూతన వ్యాపార సముదాయాల ప్రారం భోత్సవ కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ ల జిల్లా ఫోరమ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, కట్టంగూర్ మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి మాత విగ్రహానికి ఘనంగా అభిషేకములు

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 29**



మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొలువుదీరి ఉన్న సరస్వతి మాత విగ్రహానికి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మూలా నక్షత్ర యుక్త సరస్వతి దేవి అవతారం కావడంతో గ్రామంలో భవాని మాల ధరలు పాఠశాలలోని అమ్మవారి విగ్రహం సన్నిధిలో ప్రత్యేక పూజలు, ఘనంగా అభిషేకములు నిర్వ హించారు. వేకువజామునే అమ్మవారి సన్నిధిలో పంచామృత అభిషేకములు సుగంధ ద్రవ్యాభిషేకములు నిర్వహించి పూజా కార్యక్రమాల అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసి అందరూ బాగా చదువు కోవాలని అందరికీ విద్యాబుద్ధులు రావాలని కోరుకున్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాలలో పాల్గొని సరస్వతి మాతను స్తుతించారు.

## గ్రామాలలో స్వయం సేవక్ శాఖలు విస్తరించాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 29**

ప్రతి గ్రామంలో స్వయంసేవ శాఖలను విస్తరించి సేవా కార్యక్రమాలను విస్తరించాలని అన్నారు దక్షిణ మధ్య క్షేత్ర కిసాన్ సంఘం దోనూరి రాము. నార్కట్పల్లి పట్టణంలో ఆదివారం సంఘ్ శతాబ్ది ఉత్సవాన్ని ఆ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య క్షేత్ర కిసాన్ సంఘ్ దోనూరి రాము మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్వయంసేవక్ శాఖలను విస్తరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయంసేవకులు అనేక సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొంటున్నారు, అలాగే సమాజ రక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణలో కూడా సంఘం సభ్యులు చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా కురిమిళ్ళ రఘురాం , విభాగ్ సంఘచాలక్ వెంకటయ్య , జిల్లా సేవ ప్రముఖ్ మన్నెం వెంకట్ , ఖండ కార్యవాహ మర్రి హరీష్, ఖండ వ్యవస్థ ప్రముఖ్ గణగాని వెంకటేశం , ఖండ గో సేవ ప్రముఖ్ నడింపల్లి లింగస్వామి , జెనిగా కృష్ణ , పసునూరి సంపత్ , బస్తీ ప్రముఖ్ పాలకూరి రమేష్, లింగాల వెంకన్న, స్వయం సేవకులు పాల్గొన్నారు.






## అంబేద్కర్ నగర్‌లో దుర్గామాత వద్ద అన్నదానం

**కట్టంగూర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త,**



మండల కేంద్రమైన కట్టంగూర్ లోని అంబేద్కర్ నగర్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద నిత్యం పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సోమవారం రోజున దుర్గాదేవి అమ్మవారి విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నారాయణ దేవస్థానం పూజారి, పంచాంగ కర్త రామ దుగు అశ్విన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో దుర్గామాత మాలలో ఉన్న స్వాములు మేకల రమేష్ స్వామి, పిల్లి మహేష్ స్వామి, మునుగోటి కళ్యాణ్ స్వామి, ఊట్కూరి నాని స్వామి, కురుమర్తి గ్రామానికి చెందిన రాంబాబు స్వామి, సందీప్ స్వామి, జయ ప్రకాష్ స్వామి, నవీన్ స్వామి, హరీష్ స్వామి, హరీష్ స్వామి, మహేష్ స్వామి, ప్రణయ్ స్వామి, రామకృష్ణ స్వామి, విజయ్ స్వామి, సందీప్ స్వామి, సాయి స్వామి, దమ్ము స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా సద్దుల బతుకమ్మ

**కట్టంగూర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త,**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కట్టంగూర్, అయిటిపాముల, ఈదులూరు, పామనుగుండ్ల, కురుమర్తి, మునుకుంట్ల, పరడ, గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా మహిళలు పలు రకాల బత్తుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్ల వద్ద ఉంచి బతుకమ్మ పాటలను పాడి, ఆటలు ఆడారు. అనంతరం ఆయా గ్రామాల చెరువులలో నిమజ్జనం చేశారు. ఉత్తమ బతుకమ్మలను పేర్చిన వారికి లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మల ఏర్పాట్లను కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ పరిశీలించారు.

## నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి బోనాల సమర్పణ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 29** మండలంలోని వివిధ గ్రామాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం చెరువుగట్టు గ్రామంలో నరసింహస్వామి గుడి వద్ద అమ్మవారికి బోనాలను సమర్పించి తమ భక్తి చాటుకున్నారు. భక్తులు, మహిళలు మేళ తాళాలతో గ్రామ ప్రజలంతా బోనాలతో ఊరేగింపు నిర్వహించి స్వామివారికి అభిషేకములు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, బోనాలతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# పంచాయతీ ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 29 :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదినికి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీ రాజ్ తదితర అధికారులతో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలియజేస్తూ జిల్లాలో రెండు విడతల్లో ఎంపిటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను నిర్వ హించేందుకు ఆదేశించిన ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం , మొదటి విడతన నల్గొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి 18, రెండవ విడతన చండూరు, మిర్యాల గూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్పిటిసి, ఎంపి టిసిల ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతన నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీ లు , రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామపంచాయతీలు, మూడవ విడతన దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 996 బ్యాలెట్ బాక్స్ లు అవసరం ఉన్నాయని, ఎన్నికలపై ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈనెల 30న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించానున్నామని, ఎన్నికల సందర్భంగా ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు .చ తప్పకుండా , కచ్చితంగా అమలు చేసే విధంగా సంబంధిత అధికారులు అందరికీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పోలీస్ పరంగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడమే కాకుండా, ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులను పటిష్టం చేస్తామని, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఏఎస్పి మౌనిక, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి,రమణారెడ్డి , శ్రీదేవి, డిఈఓ బిక్షపతి, ఆర్టీవో లావణ్య,ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు .

# ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే..

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 29 :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలను తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# రేషన్ డీలర్లకు కమిషన్, గౌరవ వేతనం ఇప్పించాలి

## రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి ..



**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 29 :** జిల్లాలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి రావాల్సిన కమిషన్ వెంటనే ఇప్పించాలని రేషన్ డీలర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో భారతదేశం మొత్తం మీద తెలంగాణ రాష్ట్ర డీలర్లు పారదర్శకంగా పనిచేస్తూ మన తెలంగాణ పంపిణీ వ్యవస్థను మొదటి స్థానంలో నిలిపారనీ, పంపిణీలో మొదటి స్థానంలో నిలిపి ప్రజల మన్ననలను పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వస్తున్నా కానీ ప్రభుత్వము డీలర్ల సమస్యలను తీర్చటం లేదన్నారు. ఏప్రిల్ 2025 నుండి ఇప్పటి వరకు 6 నెలల సెంట్రల్ కమిషన్ విడుదల కాలేదు. అలాగే సెప్టెంబర్ మాసపు స్టేట్ కమిషన్ కూడా విడుదల కాలేదనీ, దీంతో రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతూ అప్పులు చేసి రేషన్ షాపులు నడుపుతు, తమ కుటుంబాలను పోషించు కుంటున్నారన్నారు. ప్రస్తుతం దసరా, దీపావళి పండుగల పూట కూడా డీలర్ల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితులు దాపురించాయనీ, కావున డీలర్ల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని డీలర్లకు రావాల్సి న మొత్తం కమిషన్ విడుదల చేయించేందుకు కృషి చేయాలన్నారు. ఎం ఎల్ ఎస్ పాయింట్లలో వే బ్రిడ్జిలు, తూకం చేయకుండా ఈ పాస్ మిషన్లపై డీలర్ల వేలిముద్రలు తీసుకొని డైరెక్ట్ గా ఒక్కో బస్తా 50 కేజీల చొప్పున ఉంటాయని బియ్యం సరఫరా చేస్తున్నారనీ, అందులో గన్ని బ్యాగులకు చిరుగులు పడి 48, 49 కేజీలు ఉన్నా కానీ వాటిని కూడా 50 కిలోల చొప్పున ఉంటాయని లెక్క కట్టి షాపులకు సరఫరా చేస్తున్నారు. దానితో తనిఖీ అధికారులు వచ్చి తనిఖీ చేసినప్పుడు స్టాకు లో తేడాలు ఉండటం వల్ల ఆర్థికంగా నష్ట పోవడమే కాకుండా 6 ఎ కేసులకు గురి అవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే ప్రతి రేషన్ డీలర్ కు రూ. 5000 గౌరవ వేతనం, రూ. 300 కమిషన్ ఇస్తామని ప్రభుత్వ మర్చిపోయిందని గుర్తు చేశారు. వెంటనే డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

# అస్తవ్యస్తంగా రహదారి పనులు

## అధికారుల పర్యవేక్షణ లేకుండానే పనులు

**తిప్పర్తి సెప్టెంబర్ 29ప్రభాతవార్త**





ఇండ్లూరు నుంచి పజ్జూర్ చందనపల్లి రహదారిలో జరుగుతున్న తారు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదు. అధికారుల పర్యవేక్షణ లేకుండానే పనులు చేపడుతున్నారు . ఈ రహదారిని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని వివిధ గ్రామాల ప్రజల అభ్యర్థన మేరకు పనులు మంజూరు చేయించారు. అయితే రహదారి పనులు అస్తవ్యస్తంగా చేస్తున్నారని ఇప్పటికే ఎర్రగడ్డ గూడెం పజ్జూర్ గ్రామస్తులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు ఇండ్లూరు సమీపంలో జరుగుతున్న సిసి రహదారి పనులలో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది రహదారి పొడవునా కంకర పోసిన సక్రమంగా చదును చేయలేదు ఎక్కడికక్కడే కంకర తేలింది మొరం బదులు చెరువు మట్టి పోయడంతో రహదారి అక్కడక్కడ కృంగిపోయి కనిపిస్తుంది కలవర్టుల్లో పాత వాటినే కొనసాగిస్తూ పనులు చేస్తున్నారు కల్వర్టుల కోసం గూనలు తెప్పించిన వాటిని ఉపయోగించలేదు సీసీ కంటే ముందు చేస్తున్న బెడ్ నిర్మాణ పనుల్లో కంకర ఎక్కువగా పోసి సిమెంటు ఇసుక సమపాలల్లో లేకుండానే గుత్తేదారి మమ అనిపిస్తున్నారు పది కాలాలపాటు ఉండవలసిన రహదారి పనులు ఇలా అస్తవ్యస్తంగా చేపట్టడంతో ఎన్నాళ్ళు ఉంటుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రహదారు పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయండి

## ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడండి

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 29, ప్రభాత వార్త:** టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు బక్కా శ్రీనివాసా చారి అధ్యక్షతన ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న పాఠశాలల నుండి ఉపాధ్యాయులు అవసరం ఉన్న పాఠశాలకు అదే కాంప్లెక్స్ లేదా అదే మండలంలో సర్దుబాటు చేయవలసి ఉన్నది. అక్రమాలకు తావు లేకుండా, నిబంధనలను పాటించి. ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే తేదీ 06.06.2025 న జిల్లా విద్యాశాఖాధికారి, నల్లగొండ టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా శాఖ నుండి ప్రాతినిధ్యం చేశాము. కాని నల్లగొండ జిల్లాలో ఎలాంటి ఉత్తర్వులు లేకుండా మౌఖిక ఆదేశాలతో కొంతమంది ఉపాధ్యాయులను మరియు ఉత్తర్వులు ఇచ్చి మరి కొంతమంది ఉపాధ్యాయులను అక్రమంగా డిప్యూటేషన్లో కొనసాగు తున్నారు. విద్యార్థుల అవసరం కొరకు కాకుండా. ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా అక్రమంగా డిప్యూటేషన్ చేయడం జరిగినది. జిల్లాలో ఇష్టారాజ్యంగా, యథేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్ల పర్వం జిల్లా విద్యాశాఖను అభాసుపాలు చేస్తున్నది. కావున కలెక్టర్ వెంటనే స్పందించి ఈ అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేసి, వారు వేతనం తీసుకునే పాఠశాలలోనే విధులు నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గత ఉత్తర్వులలోని తప్పిదాలను సరిచేసి విద్యార్థుల సంఖ్యా రీత్యా అవసరం ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించి ఉపాధ్యాయులు విధిగా విధులలో చేరే విధంగా చూడాలని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై మరియు అక్రమాలను ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా శాఖ నుండి ప్రత్యక్ష కార్యాచరణను చేపట్టుతామని తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లావ్యాప్తంగా 29 మంది అసంబద్ధమైన సర్దుబాట్లను రద్దు చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా శాఖ నుంచి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మరొక రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, కోశాధికారి వడిత్య రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శులు యం. శ్రీనివాస్ రెడ్డి, గేర నరసింహ, నలపరాజు వెంకన్న, పగిళ్ళ సైదులు, కొమ్మరాజు సైదులు, ఎం. చిన్న వెంకన్న, కోట్ల యాదగిరి ఆడిట్ కమిటీ కన్వీనర్ ముకళయ్య, సభ్యులు టి. నరసింహ మూర్తి, మధుసూదన్, పి. నరసింహ, శ్యామ్ కుమార్, ఆర్. రాకేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సహకార సంఘానికి పూర్వ వైభవాన్ని తెస్తాం అప్పం రామేశ్వరం



రామన్నపేట, సెప్టెంబర్ 29 29 ప్రభాతవార్త : గతంలో పాలకవర్గాన్ని రద్దు చేయడం ద్వారా ఏడు సంవత్సరాలు సిరిపురం చేనేత సహకార సంఘం పూర్తిగా వెనుకబడిపోయిందని, దానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సిరిపురం చేనేత సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ అప్పం రామేశ్వరం అన్నారు. సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలోని సిరిపురం చేనేత సహకార సంఘం 73వ వార్షిక, 79 వ సాధారణ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలు బాగా నడవాలి అంటే చేనేత వృత్తిదారులకు పని కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. పారిశ్రామికులు ఆర్డర్ ఫామ్ ద్వారా పొందిన నూలు 45 రోజులలో వస్త్రంగా తయారు చేసి సంఘానికి అప్పజెప్పాలని ఆయన సూచించారు. తద్వారా వృత్తిదారులకు, చేనేత కార్మికులకు సకాలంలో డబ్బులు అందుతాయని, చేనేత సహకార సంఘం కూడా ఆర్థికంగా బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం టెస్కో ద్వారా సంఘాలలో ఉన్న వస్త్రాలను ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి డబ్బులు అందజేయాలని కోరారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా నూతన డిజైన్లను రూపొందించి పారిశ్రామికులకు అందజేయాలని, విస్తృతమైన మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. చేనేత వృత్తిదారుల వ్యక్తిగత, సహకార సంఘాల రుణాలన్నిటిని మాఫీ చేయడానికి వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చేనేతకు జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, చేనేతకు మాత్రమే జియో ట్యాగ్ వేయడం సరికాదని, దానిని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మహాసభలో చేనేత సీనియర్ నాయకులు పున్న రామలింగం, రాపోలు నరసింహ, రాపోలు వీరమోహన్, బడుగు రమేష్, పున్న వెంకటేశం, మిర్యాల భాస్కర్, రాపోలు స్వామి, డైరెక్టర్లు రాపోలు లక్ష్మమ్మ, జెల్ల లక్ష్మీనారాయణ, ఏలే నరసింహ, గుండు బాలరాజు, రాపోలు పాపయ్య, రాపోలు రమేష్, సంగెశెట్టి వెంకటమ్మ, నాయకుల అప్పం పెంటయ్య, జెల్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## దసరా కానుకగా ప్రోత్సాహక నగదు పంపిణీ

భువనగిరి, సెప్టెంబర్

దసరా కానుకగా ప్రోత్సాహక నగదు పంపిణీభువనగిరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్తదసరా పండుగను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి గారు సోమవారం పౌరసరఫరాల సంస్థ గోదాములో పనిచేస్తున్న సిబ్బందికి బహుమతులనుఅందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 91 మంది హమాలీలకు ఒక్కొక్కరికి రూ.7,500/ చొప్పున దసరా బోనస్ ఇవ్వడంతో పాటు రూ.900/ విలువ గల స్వీట్ బాక్స్‌లు కూడా అందజేశారు. అదేవిధంగా ప్రతి హమాలీకి 2 జతల బట్టలు, 5 మంది స్వీపర్లకు 2 జతల చీరలు దసరా కానుకగా అందజేయబడ్డాయి. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ డి. హరికృష్ణ, ఆఫీసు సిబ్బంది కె. గణేష్, హమాలీలు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పండుగల సందర్భంగా కార్మికుల కు, సిబ్బందికి ప్రోత్సాహకరమైన బహుమతులు ఇవ్వడం ద్వారా వారిలో సంతోషం కలుగుతుందని, ఇది పనితీరును మెరుగుపరచడంలో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. పండుగను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి గారు సోమవారం పౌరసరఫరాల సంస్థ గోదాములో



పనిచేస్తున్న సిబ్బందికి బహుమతులనుఅందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 91 మంది హమాలీలకు ఒక్కొక్కరికి రూ.7,500/ చొప్పున దసరా బోనస్ ఇవ్వడంతో పాటు రూ.900/ విలువ గల స్వీట్ బాక్స్‌లు కూడా అందజేశారు. అదేవిధంగా ప్రతి హమాలీకి 2 జతల బట్టలు, 5 మంది స్వీపర్లకు 2 జతల చీరలు దసరా కానుకగా అందజేయబడ్డాయి. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ డి. హరికృష్ణ, ఆఫీసు సిబ్బంది కె. గణేష్, హమాలీలు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పండుగల సందర్భంగా కార్మికుల కు, సిబ్బందికి ప్రోత్సాహకరమైన బహుమతులు ఇవ్వడం ద్వారా వారిలో సంతోషం కలుగుతుందని, ఇది పనితీరును మెరుగుపరచడంలో దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

బీబీనగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ 9 వ వార్షికోత్సవం( హారిక స్కూల్ లైన్) శరన్నవరాత్రులు ఉత్సవాల్లో కొలువుదీరిన అమ్మవారికి మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, సహకార సమితి డైరెక్టర్ సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు, మంగ లింగేష్, రొడ్డ శ్రీనివాస్, పొట్ట అంజి, నెల్లుట్ల శ్రీశైలం, పట్టణ ప్రముఖులు, పంజాల లాలయ్య, సోమ ముత్యాలు, నెల్లుట్ల సుధాకర్, బసవరాజు, అంజిరెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎండి మోయిన్, ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానందం గౌడ్, ఒవల్దాస్ మహేష్, మహేష్, గౌతమ్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో దొంగనోట్ల కలకలం

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:



భువనగిరిలో దొంగ నోట్లు కలకలం సృష్టించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం. పట్టణానికి చెందిన పల్లెర్ల నాగేంద్రబాబు కిలానగర్లో మొబైల్ షాప్ నడుపుతుండగా సోమవారం గుర్తు తెలియని వ్యక్తి షాపు దగ్గరికి వచ్చి తన దగ్గర 11 వేల నగదు ఉందని తన బంధువులకు ఫోన్ పే చేయమని బ్రతిమాలడంతో తన ఫోన్ పే ద్వారా బాధితుడు చెప్పిన నెంబర్ కు పంపించాడు. అనంతరం నగదు రూపంలో 11 వేలు తీసుకున్నట్లు తెలిపారు. అనుమానం వచ్చిన అతను పరిశీలించగా నకిలీ నోట్లుగా అనుమానం రావడంతో పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు.

## దుర్గామాతకు కుంభం కీర్తి రెడ్డి ప్రత్యేక పూజలు

బీబీనగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఏర్పాటు దుర్గామాత మండపం వద్ద సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుమార్తె కుంభం కీర్తి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, సహకార సమితి డైరెక్టర్ సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు, మంగ లింగేష్, రొడ్డ శ్రీనివాస్, పొట్ట అంజి, నెల్లుట్ల శ్రీశైలం, పట్టణ ప్రముఖులు, పంజాల లాలయ్య, సోమ ముత్యాలు, నెల్లుట్ల సుధాకర్, బసవరాజు, అంజిరెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎండి మోయిన్, ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానందం గౌడ్, ఒవల్దాస్ మహేష్, మహేష్, గౌతమ్ శరత్ తదితరులు పాల్గొన్నారు







## గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి

రామురామన్నపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవా



గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన నకిరేకంటి రాము ఏకగ్రీవంగా ఎన్నిక య్యాడు. ఇటీవల భువనగిరిలో జరిగిన జిల్లా మహాసభలో ఈ ఎన్నిక జరిగినట్లు, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వం పాలడుగు భాస్కర్, పైళ్ల గణపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాము విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమస్యల పరిష్కారం కోసం సి.ఐ.టియు ఆధ్వర్యంలో చేసే పోరాటాల్లో కార్మికులందరినీ మమేకం చేసి ఉద్యమిస్తామని, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి కార్మికుల సమస్యల కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని కోరాడు.

## వీధిలైట్లు పంపిణీ చేసిన: మాజీ ఎంపిటిసి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి


బొమ్మలరామారం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని హాజీపూర్ గ్రామంలో 20 వీధి లైట్లను స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం చేతుల మీదుగా గ్రామపంచాయతీ కార్యదర్శి హనుమాన్ కు స్వామి వివేకానంద ఫౌండేషన్ మాజీ ఎంపీటీసీ యాదాద్రి భువనగిరి జిల్లా కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు అనంతరం మాట్లాడుతూ గ్రామంలో స్థానిక నాయకులు లేక గత రెండు సంవత్సరాలుగా వీధిలైట్లలో లైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దసరా పండుగ సందర్భంగా వీధి దీపాలు లేక గ్రామం చీకట్ల అమ్ముకు పోతుందని ఉద్దేశంతో వీధిలైట్లను ఇచ్చానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో కూడా గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు...

## అభినవ యూత్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం భూదాన్

పోచంపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

:మున్సిపల్ కేంద్రంలోని అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతీమాత అవతరించినవంటి



మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని, విద్యా సరస్వతి అనుగ్రహ కటాక్ష కార్యక్రమము మద్దెలమ్మ దేవాలయంలో యువజన సంఘం అధ్యక్షులు జోగు రవీందర్ ఆధ్వర్యంలో పుస్తక పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూరపల్లి రాము, రచ్చ రమేష్, వేముల నరేష్, మహేశ్వరం ప్రసాద్, బిజ్జా బాలకృష్ణ, వర్కాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

.సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి

*మాడుగులపల్లి, సెప్టెంబర్ 29ప్రభాత వార్త*

మోత్కూర్ పాలేరు వాగుపై నిర్మాణంలోఉన్న బ్రిడ్జిని నిర్మాణం ను పూర్తి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక సిపిఎం నాయకులు, రైతులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు. చివరి దశలో బ్రిడ్జి నిర్మాణానికి బడ్జెట్ సరిపోలేదనే కారణంతో అర్థాంతరంగా నిలిపివేయడం జరిగిందన్నారు.మిగతా బడ్జెట్ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి వెంటనే నిధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.బ్రిడ్జి లేకపోవడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు వరదల కారణంగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయన్నారు. బ్రిడ్జి దాటి పోయే పరిస్థితి లేకపోవడం వలన చుట్టూ 5 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు.రైతులు తమ పంట పొలాలు, చేన్లకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.దాదాపు రెండు సంవత్సరాల నుండి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోవడం బాధాకరం అన్నారు.మిగతా నిధులు మంజూరైన తర్వాత నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు అలసత్వం వహించకుండా



వీలున్నంత తొందరలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఆగామోత్కూర్ పాలేరు వాగుపైన బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.త్వరలో సంబంధిత ఉన్నతాధికారులు, మంత్రిని కలుస్తామని తెలిపారు.అయన వెంట సీపీఎం మండల నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి,పుల్లెంల శ్రీకర్,చారి,పతాని శ్రీను శాఖ కార్యదర్శి బంటు రాజు,రైతులుఅండెం గిరి,బంటు సైదులు,పిల్లల మధు,దాసరి శ్రీను, రవి,కోల నాగేష్,పల్ల భిక్షం,బంటు శ్రీను,నాగేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మాకు కేటాయించిన షాపులను మేమే నడుపుకుంటాం

సంఘం బలోపేతానికి పాటుపడాలి. శ్రీరాములు గౌడ్

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

గౌడ కులస్తులకు ప్రభుత్వం మద్యం దుకాణాలలో 15!! రిజర్వేషన్ కల్పిస్తుందని, ఆ రిజర్వేషన్ ప్రకారం మాకు కేటాయించిన షాపులను మేమే నడుపుకుంటామని గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండు శ్రీరాములు, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ముఖ్య సలహాదారులు గుండు నరేందర్ గౌడ్ లు తెలిపారు. సోమవారం స్థానిక ఆ సంఘం భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం దుకాణాలు అలర్ట్ అవుతున్నాయని, ఆ సందర్భంలో కొందరు బినామీలు వచ్చి గౌడ కులస్తులకు గుడ్ విల్ ఇచ్చి దుకాణాలను నడుపుకుంటున్నారన్నారు.గతంలో మాదిరి కాకుండా గౌడ కులస్తులకు కేటాయించిన మద్యం దుకాణాలను గౌడ కులస్తుల నడుపుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వచ్చిన లాభాలను సంఘం భవనం నిర్మాణం పూర్తి చేసేందుకు ఖర్చు చేస్తామన్నారు. మద్యం దుకాణం టెండర్లలో



బినామీలు రాకూడదని హెచ్చరించారు.గౌడ కులస్తులను మభ్యపెట్టి మద్యం దుకాణాలను తీసుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గౌడ కులస్తులందరూ ఐక్యంగా ఉండి సంఘం బలోపేతంతో పాటు పేద గౌడ కులస్తులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గౌడ సంఘం భవనం నిర్మాణం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు జక్రిపోతుల రాములు గౌడ్, ఉదయభాస్కర్ గౌడ్, వెంకన్న, సైదులు, నరసింహ, జాజుల లింగం గౌడ్, బోడ పాండుగౌడ్, అంజయ్య, కొప్పు సత్యం గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి లక్ష్యం

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



మిర్యాలగూడ సమగ్ర అభివృద్ధి తన లక్ష ్యం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో ని పలు వార్డులలో 15వ ఆర్థిక సంఘం నిధులతో డ్రైనేజీ కాల్వ ల నిర్మాణానికి శంకుస్థాపన లు చేసి మాట్లాడారు. పట్టణ పరిధిలో మురుగు నీటి వ్యవస్థ మెరుగు పర్చేందుకు జనరల్ ఫండ్స్ కింద రూ. 6 కోట్ల 80లక్షలు రూపాయల నిధులతో పలు కాలనీ ల్లో కొత్తగా డ్రైనేజ్ కాల్వలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్. డి ఈ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్ దేశి డి శేఖర్ రెడ్డి, 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుక

*బీబీనగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మలను అందంగా పెంచుకొని గ్రామాల్లోని ప్రధాన కోడళ్ళ వద్ద పెట్టి బతుకమ్మ పాటలతో మహిళలు ఆడారు. మండలంలోని లక్షి ్మదేవి కూడా గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.



## సరస్వతి మాతగా దుర్గాదేవి దర్శనం

*భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్ 29, ప్రభాత వార్త*

:దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు సరస్వతి మాతగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామి దేవాలయం లో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా సరస్వతి అవతారంలో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ చిన్నారులకు పలకలు పంపిణీ చేసి అనంతరం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పురపాలక కేంద్రంలోని మహమ్మాయ కాలనీలో శ్రీ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాకేసారం సత్తిరెడ్డి, బాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి సభ్యులు మహా అన్నదాతలుగా వ్యవహరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో మాజీ వైస్ బాత్ క లింగస్వామి, మార్కండేయ స్వామి దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరియాదగిరి, మహమ్మాయి దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం రమేష్, అంజయ్య, గోరుగంటి నరసింహ, నిరంజన్, సందీప్ రెడ్డి, గంజి నవీన్, ఏల శ్రీ శ్రీ, ఏలే సాయి, చెరుకు శ్రీకాంత్, చేరాల సాయి, భాను ,వంశీ ,శివ పవన్ ,తదితరులు ఉన్నారు.

## పిర్యాదుదారులకు బరోసా కల్పించాలి

ఎస్పీ శ్రీ. కె నరసింహ.

*సూర్యాపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:*

పిర్యాదుదారులతో మాట్లాడిపిర్యాదులు,పరిశీలించినఎస్పీశ్రీ.కె,నరసింహ .శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపైవెంటనే,చట్టపరంగా చర్యలుతీసుకోవడం,జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాద ుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్టపరిదిలో,పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులనుఎస్పీ ,ఆదేశించారు. అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలని అన్నారు.




## డిఎస్పి గా ఎంపికైన తేజస్విని

*మాడుగులపల్లి, సెప్టెంబర్ 29ప్రభాత వార్త*



మండలంలోతోపుచర్ల, బొమ్మకల్ గ్రామాలలో గ్రామపాలన అధికారి(జిపిఓ) గా విధులు నిర్వహిస్తున్న, లక్ష ్మల్ల తేజస్విని ఇటీవల విడుదలైన గ్రూపులో ఒన్ ఫలితాలలో, డిఎస్పి గా ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సరోజపావని ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆమెను శాలువాతో సన్మానించిన, పుష్ప గుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి చదివించిన తల్లిదండ్రులు జ్యోతి, శ్రీనివాస్ లకు,ఉద్యోగ ప్రయత్నంలో వెన్నంటి ప్రోత్సహించిన భర్త దయాకర్ కృతజ్ఞతలు తెలిపారు.సూర్యాపేట జిల్లాలో బాల్య విద్యానభ్యశించి,ఉస్మానియా యూనివర్సిటీలో, బి ఈ పూర్తి చేసిన ఆమె వివాహనంతరం, మిర్యాలగూడ స్థిరపడి,2018 లో,తిప్పర్తి విఆర్ఓ గా, పంచాయతీ రాజ్ డిపార్ట్ మెంట్ మాడుగులపల్లి లో జూనియర్ అసిస్టెంట్ గాను ,2025 సంవత్సరంలో మండలంలోని తోపుచర్ల, బొమ్మకల్ గ్రామాలలో విధులు నిర్వహిస్తూ,ఇటీవల వెలువడిన గ్రూప్ వన్ ఫలితాలలో,డిఎస్పి గా ఎంపిక కావడం తో మాడుగులపల్లి తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.వారి వెంట డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదయ్య,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మండల జిపిఓ లు మొదలగు వారున్నారు.

## ప్రకృతిని దైవంగా కొలిచే పండుగే బతుకమ్మ



*మాడుగులపల్లి, సెప్టెంబర్ 29ప్రభాత వార్త*

తీరొక్క పూలతో, మహిళలు బతుకమ్మ ను పేర్చి తొమ్మిది రోజులు తొమ్మిది తీర్ల, తీరొక్క పూలతో, పసుపు, కుంకుమను నైవేద్యంగా కొలిచే సంస్కృతి, సంప్రదాయాల పండుగే ఈ బతుకమ్మ పండుగ అని, ఇందుగుల గ్రామంలో తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ ను మహిళలందరు కలసి గ్రామ నడిబొడ్డున సంబురంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కళ్ళు శ్రీనివాస్ రెడ్డి, మునుగోటి యాదయ్య, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, తాన్దార్ పల్లి నాగరాజు గౌడ్ గ్రామ మహిళలు, పిల్లలు మొదలగువారు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

*వేములపల్లి, సెప్టెంబర్ 29ప్రభాత వార్త*

మండలంలోని అన్నపురెడ్డిగూడెంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం సరస్వతి దేవి అవతారంలో భాగంగా విద్యార్థులకు గ్రామానికి చెందిన చల్ల ఆంజనేయులు బుక్స్ పెన్సు అందజేశారు. విద్యార్థులకు, నిరుద ్యోగులకు సరస్వతి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.



ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసాలతో కిక్కిరిసిన ఆలయాలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా 8 వ రోజు సోమవారం నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో, శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అమ్మవారిని చదువుల తల్లి సరస్వతి దేవిగా అలంకరించారు, ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసాచార్యులు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు, సరస్వతి దేవిని దర్శించుకోవడానికి నేరేడుచర్ల పట్టణము, మండలం నుండి కాకుండా పరిసర ప్రాంత మండలాల ప్రజలు బారులు తీరారు, విద్యార్థులు తల్లిదండ్రులు అమ్మవారిని దర్శించుకునిమొక్కులుచెల్లించుకున్నారు,



విద్యార్థులు తల్లిదండ్రులతో ఆలయాలు కిక్కిరిసిపో యాయి, భక్తులకు కావలసిన ఏర్పాటను ఆలయ కమిటీలు పర్యవేక్షి ంచి తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆయా కార్యక్రమాల లో ఆలయ కమిటీ చైర్మన్ లు కొణతం ఆదిరెడ్డి రాచకొండ రామకోటేశ్వరరావు కొణతం చిన్న వెంకటరెడ్డి,



నాగండ్ల శ్రీధర్, కె సూరిబాబు, కట్ట గణేష్ రెడ్డి కొణతం కృష్ణారెడ్డి కొణతం రామిరెడ్డి, పొనుగోటి జంగారావు భువనగిరి అంజయ్య అరె కృష్ణారెడ్డి, వెంపటి హరి నారపరాజు రాము, కిషోర్ గుంటూరు మధు, గుంటూరు శీను కట్టా వెంకటరెడ్డి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సామూహిక సహస్ర నామ కుంకుమార్చనలు





*మేళ్ళచెర్వు సెప్టెంబర్ 29 ప్రభాత వా*

స్థానిక శ్రీ దుర్గా దేవి ఆలయంలో సోమవారందసరా నవరాత్రుల ఉత్సవముల 8వ రోజు కార్యక్రమాలలో భాగంగా అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకములు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు శ్రీ చక్ర అర్చనలు మంగళహారతులు పాలు, పరమ్మాన్నం, అటుకులు, బెల్లం, నైవేద్యములను ఆరగింపు చేశారు. శ్రీ లక్ష్మీ ్మ సరస్వతి మహా విద్యా హోమములు అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు భజనలు వైభవంగా జరిగాయి. శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శ్రీ కోదండరామాలయంలో మండలంలోని అన్ని గ్రామాలలో 8వ రోజు దసరా నవరాత్రుల ఉత్సవములు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమాలలో చండీ ఉపాసకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ లలితా ఉపాసకులు యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ విద్యా ఉపసాకులు వీణ సాయి శ్రీనివాస వెంకటరామ శర్మ కొంకపాక శివవిష్ణు వర్ధన శర్మ శివ ధనుంజయ శర్మ, సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసు దేవా చార్యులు, భట్టర్ శేషు స్వర్ణ యాజి వెంకట నారాయణ వామ దేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారా చార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సద్దుల బతుకమ్మ ఉత్సవములు



*మేళ్ళచెర్వు సెప్టెంబర్ 29 ప్రభాత వార్త*

స్థానిక శ్రీ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలోశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామ పంచాయితీ ఆవరణములో శ్రీ నగర్కాలనీలో, ప్రియ నగర్ కాలనీలో మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ ఉత్సవములు కన్నుల పండువగా జరిగాయి. బతుకమ్మ తల్లికి పాలు, పెరుగుఅన్నం, పులిహోర, చిత్రాన్నాం, కొబ్బరిపొడి, నువ్వులపొడి నైవేద్యముగా ఆరగింపు చేశారు. మేళ తాళములతో భజన కోలాటములతో స్థానిక చెరువులలో సాంప్రదాయ ప్రకారంగా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వేలాది మంది మహిళలు పాల్గొన్నారు.



## ప్రియాసిమెంట్ వైద్యశాలలో రక్తదాన శిబిరం

*మేళ్ళచెర్వు సెప్టెంబర్29 ప్రభాత వా*



మ్తండలంలోని రామాపురం గ్రామపంచాయితి పరిధిలో గల ప్రియా సిమెంట్ వైద్యశాలలో సోమవారం స్వచ్ఛత ఐసేవ కార్యక్రమంలో బాగంగా రక్తదానం శిభిరం నిర్వహించారు. ఉచితంగా 47 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ హెడ్ సి.జి.యమ్. ఆవుల సీతారామి రెడ్డి, జి యమ్ శ్రీనివాస రెడ్డి, డి.జి.యమ్. చెరుకువాడ వెంకటేశ్వరరావు, డాॅ మధన్ మోహన్, డా++ చంద్రకాంత్ విజయవాడ రెడ్ క్రాస్ సొసైటి బృందంతో పాటు వైద్య సిబ్బంది పరిశ్రమ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## డి.ఎస్.పి ఉద్యోగం సాధించిన రాహుల్

*గరిడేపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :*



గరిడేపల్లి మండలం కట్ట వారి గూడెం గ్రామంలో ఓ విద్యా కుసుమం వికసించింది. చిన్న వయసులోనే గ్రూప్ 1 ర్యాంక్ పొంది పెద్ద కొలువు సాధించి ప్రతిభను చాటాడు. కట్ట వారి గూడెం కి చెందిన దాసరి రాహుల్ ఏకంగా తొలి ప్రయత్నం లోనే డిఎస్పీగా ఉద్యోగం సాధించి ఔరా అనిపించాడు. రాహుల్ తల్లిదండ్రులు దాసరి శ్రీనివాస్, సరితఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయు లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై ఎంపికైన రాహు ల్ మాట్లాడుతూ నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతూనే మధ్యాహ్నాం సివిల్స్ కి సిద్ధపడినట్లు తెలిపారు. 2023లో డిగ్రీ పూర్తి చేసుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2024 లోవిడుదల చేసిన అనుబంధ గ్రూప్ వన్ నోటిఫికేషన్ ద్వారా గ్రూప్ వన్ కి దరఖాస్తు చేసినట్లు తెలిపారు. గ్రూప్ వన్ బ్యాంకు ద్వారా ఉద్యోగం సాధించాలని పట్టుదలతో చదివినట్లు తెలిపారు. కేవలం తక్కువ సమయంలోనే కష్టపడి చదవడం ద్వారా తన లక్ష్యాన్ని సాధించినట్లు వివరించారు. ఈ లక్ష్యసాధనలో 471 మార్కులతో రాష్ట్రస్థాయిలో 220 ర్యాంకుతో డిఎస్పీ ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. రాహుల్ తాత, అమ్మమ్మ నేరేడుచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు చింత మల్ల సైదులు కోటేశ్వరమ్మ ప్రోత్సాహంతో, తల్లిదండ్రులు, మేనమామ చింతమల్ల రాంబాబు మార్గదర్శకత్వంలో డీఎస్పీగా ఉద్యోగం సాధించినట్లు రాహుల్ పేర్కొన్నారు. చిన్న వయసులోనే డిఎస్పి ఉద్యోగ సాధించి తన ప్రతిభను చాటుకున్న రాహుల్ ను నాయనమ్మ దాసరి సైదమ్మ స్నేహితులు, బంధువులు గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు.

## అంబరాన్నంటిన పూల పండుగ సంబరాలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ రాగాయుక్తంగా ఆలపించి సాంప్రదాయ సిద్ధంగా నేరేడుచర్లలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి, నేరేడుచర్ల పట్టణము మండలంలో సోమవారం సాయంత్రం చివరిసద్దుల బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు, గత తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను జరుపుకున్నారు, స్థానిక శ్రీ విజయదుర్గాలయం అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం, ఆటోనగర్, విద్యానగర్ తదితర ప్రదేశాలలో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు, తంగేడు చామంతి గునుగు బంతి గడ్డి తదితర పూలతో దొంతర దంతరులుగా అందమైన ఆకృతలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను చేతబడిన మహిళలు పట్టణము నలుమూలల నుండి బతుకమ్మ ఆడే ప్రదేశానికి తరలివచ్చారు, పసుపు కుంకుమ గంధము ఆకు వక్కలతో రూపొందించిన గౌరమ్మ చుట్టూ బతుకమ్మలను ఉంచి గౌరీ పూజ నిర్వహించారు,




## చిన్ననాటి మిత్రుని కుమార్తె కు చదువుకు ప్రోత్సాహం



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:*

పదో తరగతి పరీక్షలో !!ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివి సూర్యాపేట జిల్లా లోనే ప్రతిభను ప్రదర్శించి మొదటి ర్యాంకు సాధించడమే కాకుండా ప్రతిష్టాత్మక ఐ ఐ టి బాసరలో సీటు సాధించిన చిన్ననాటి మిత్రుడు ఐల నాగరాజు కుమార్తె మోనిక కు!!రూ 10 వేల రూపాయలు చిరు ఆర్థిక ప్రోత్సా హకం మిత్రులు సోమవారం ఇంటికి వెళ్లి అందించారు. హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్ ఎస్ పి జిల్లా పరిషత్ పాఠశాల 199499 బ్యాచ్ పూర్వ విద్యా ర్థులు తమ చిన్ననాటి స్నేహితు డి కుమార్తె చదువులకు ఆర్థిక చేయూత ను అందించటం ను స్థానికంగా ఉన్న పలువురు ప్రశం సించారు. గత కొన్ని సంవత్సరా లుగా ఈ మిత్ర బృందం తమతో పాటు చదువుకున్న స్నేహితులు అకాల మర ణం పొందగా వారి కుటుంబాల కు సైతం తాము న్నామని ముందుకొచ్చి సహా యం అందించి ఆత్మీయంగా మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్ర మం లో సులువ శ్రీనివాస్, రామి శెట్టి శ్రీనివాస్, ఏ.రవి, టి రమేష్ రెడ్డి, వెంకటరమణ, నాగరాజు తో పాటు ఇతర మిత్ర బృందం పాల్గొన్నారు.

## మేళ్ళచెర్వు మండలంలో యం.పి.పి.టి.సి.ల రిజర్వేషన్లు

*మేళ్ళచెర్వు సెప్టెంబర్ 29 ప్రభాత వా*

మ్తండలంలోని 12 యం.పి.పి.టి.సి. స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు.బి.సి. జనరల్ మేళ్ళచెర్వు 1 / మేళ్ళచెర్వు 2 / వెల్లటూరు యస్.సి. జనరల్ రామాపురం 2, యస్.టి. జనరల్, కందిబండ 2, ఓసి జనరల్, రామాపురం 1/హేమ్లాతండా, బి.సి. మహిళ, మేళ్ళచెర్వు 3 / వేపల మాధారం, యస్.టి. మహిళ, మేళ్ళచెర్వు 4, యస్.సి. మహిళ, కందిబండ 1, ఓ.సి. మహిళ, రేవూరు యం.పి.టి.సి.స్థానాల రిజర్వేషన్లను ఖాయం చేశామని అధికారులు వివరించారు.

## పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు



*నేరేడుచర్ల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని పెన్షనర్ల భవనంలో సోమవారంఈ నెలలో జన్మించిన పెన్షనర్లకు సామూహిక జన్మదిన సంబరాలను జరుపుకున్నారు ఈ సందర్భంగా పలువురు పెన్షనర్లు మాట్లాడుతూపెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని పిఆర్ సి అమలు చేయాలని పెన్షనర్లకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు, ఈ నెలలో జన్మించి గడ్డిపాటి సుభాష్ చంద్రబోస్ ఉట్ల వెంకటేశ్వర్లు వల్లభనేని కోటేశ్వరరావు జిన్నా రెడ్డి వీరారెడ్డి జిలకర రామస్వామి లను పూలమాలలతో శాలువాలతో జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమానికి ఉప్పల లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి పోతుగంటి సత్యనారాయణ కోశాధికారి బండి బుద్ధారెడ్డి బొడ్డుపల్లి సుందరయ్య ఎడవల్లి బుచ్చిరెడ్డి బండారి కృష్ణయ్య జయసుందర్రావు దేవబిక్షం లక్ష్మీ ్మకాంతమ్మ మంగళగిరి లింగమ్మ చావా వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు

## మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ కు బిఆర్ఎస్ నేతల సత్కారం

**రాజాపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

మదర్‌డైరీ డైరెక్టర్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన రాజాపేట పాల సొసైటీ చైర్మన్,బిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ ను సోమవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు సత్కరించి అభినందించారు.తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి,ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి,మాజీ ప్రభుత్వవిప్,ఆలేరు మాజీఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్,టెస్కాబ్ మాజీవైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ప్రముఖులు మదర్‌డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు,యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మాజీ ఎంపీపీ



గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మాజీ సర్పంచులు రామిండ్ల నరేందర్,మాడోత్ రాముల నాయక్, లక్ష్మణ్ నాయక్, పాల సంఘం చైర్మన్లు నీల బిక్షపతి, బాలరాజు రెడ్డి, ఒగ్గు బిక్షపతి, ఉప్పలయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శికి డాక్టర్ వంగపల్లి సన్మానం

**రాజాపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం,లోటస్ టెంపుల్ ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికైన రాజపేట వాసి ఉప్పల రమేష్ ను సోమవారం ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శాలువతో సత్కరించి అభినందించారు. సత్రం వ్యవస్థాపక కార్యదర్శి, ఆధ్యాత్మిక సేవ పరుడు ఉప్పల పెద్ద పోచయ్య వారసత్వం పునికి పుచ్చుకుని సేవలో నిరంతరం ముందుంటూ ప్రధాన కార్యదర్శిగా ఉప్పల రమేష్ ఎదగడం సంతోషంగా ఉందని ప్రశంసించారు. మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అంజయ్యస్వామి ఆశీర్వదించారు. అంజయ్యస్వామి వెంట రాజపేట మండలం రఘునాథపురం ఆర్యవైశ్య సంఘ సీనియర్ నాయకులు బిజ్జాల విశ్వనాథం రమేష్ ను సత్కరించి అభినందించారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి చెంతనగల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్న సత్ర సంఘం లోటస్ టెంపుల్ లకు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అవసరమని, కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని, విజయవంతంలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్ అంజయ్య స్వామిని కోరారు.

## సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపిన...జనగాం

**ఆలేరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సోమవారం బతుకమ్మ కుంట అంబర్ పేట హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమక్షంలో నూతనంగా ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరైన నేపథ్యంలో సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని కోట్లు విలువ చేసే భూములను పరిరక్షించి ఆడపడుచులకు బతుకమ్మ కుంట ఏర్పాటు చేయడం సంతోషదాయకమని తెలిపారు.

## ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరులో వాయనాల పంపిణీ

**ఆలేరు, సెప్టెంబర్ 29 ,ప్రభాతవార్త:**



ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ యాలాద్రి లు అన్నారు. సోమవారం ప్రేమ సేవాసదనం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆలేరు లోని స్థానిక పెద్ద వాగు వద్ద మహిళలకు వాయనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణాలో మహిళలు భక్తి శ్రద్ధలతో పూజించే,పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.బంతి, చేమంతి, గునుగు,తంగేడు తదితర పూలతో బతుకమ్మను చేసి, మహిళలు ఆనందంగా జరుపుకునే పండుగ.తెలంగాణకు బతుకమ్మ పండుగ బ్రాండ్ అంబాస్సిడర్ అన్నారు.మనస్సును,నీళ్లను శుభ్రం చేసే ఆనందాల పండుగ.ఈ పండుగ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో వాయనాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.గత పాతికసంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం విశేషం అన్నారు.ఈ కార్యక్రమంలో బండిరాజుల శంకర్, సంస్థ ఫౌండర్,ఆలేరు మాజీసర్పంచ్ ఆకవరం మోహన్ రావ్,డైరెక్టర్ మహమ్మద్ కుర్శీద్ పాషా,మాజీసర్పంచ్ సందుల సురేష్,మాజీ కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి,జూలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి,మహమ్మద్ బాబు,చెక్క పరశురాములు,కోరుకొప్పుల మల్లేశం,దూడం మధు, జానకి, మున్నీ బేగం, కుర్శీదా, ఫహీజా, సత్యాల్,బజ్జూరి రవి, అనితా బాయి,చింతకింది వెంకటేష్ తదితరులున్నారు.

## గ్రూప్ 2లో ఉద్యోగం సాధించిన పద్మశాలి యువ కెరటం

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన ఏలూరి సత్యలక్ష్మి బాల నరసయ్య కుమారుడు సచిన్ గ్రూప్ 2 లో (అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్) హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ లో జాబ్ సాధించారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేశం సోమవారం సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి యువకుడు గ్రూప్ 2 నందు ఉద్యోగం సాధించడం పట్ల అభినందిస్తున్నట్లు , పద్మశాలి యువతి,యువకులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎర్రగుంట్ల చంద్రశేఖర్, కోశాధికారి మెరుగు మధుసూదన్, సహాయ కార్యదర్శి ఎక్కలదేవి భాస్కర్, కార్యవర్గ సభ్యులు వల్లకాటి సురేష్, మిర్యాల కృష్ణ పాల్గొన్నారు.

## విశేష కార్యక్రమాలతో విరాజిల్లుతున్న క్షేత్రం

**ప్రధానార్చకులు కాండూరి వెంకట చార్యులు వెల్లడి**

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో సోమవారం మూల నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం నుండి గురువారం వరకు అనగా..మూల నక్షత్రం నుండి శ్రవణా నక్షత్రం వరకు త్రయాహ్నిక దీక్షాపూర్వకముగా..శ్రీపాంచరాత్ర ఆగమాను సారముగా



శ్రీమహాలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో కలశస్థాపన పూర్వక విశేష ఆరాధన, సహస్రనామ అర్చనలు చేస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకట చార్యులు తెలిపారు. తొలి రోజు సోమవారం విష్వక్సేన ఆరాధనతో ప్రారంభించారు.ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారి సన్నిధిలో విశేషముగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని కూడా ప్రధానార్చకులు కాండూరి వేంకటాచార్యులు తెలిపారు.

## యాదగిరి గుట్ట వార్త

## సరస్వతి స్వరూపిణికి ప్రత్యేక పూజలు

**యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా 8వ రోజు శ్రీసరస్వతి దేవీగా అమ్మవారు భక్తు లకు దర్శనం ఇచ్చారు. సోమవారం ఉద యం ప్రాత:కాల పూజలు అర్చనలు, పారాయణాలు,శ్రీదేవీ మూలమంత్ర జపం జరిపారు.మధ్యాహ్నం శ్రీదేవీ చతుషష్టి ఉపచార పూజ,నీరాజనమంత్రపుష్పములు,తీర్థ ప్రసాద వినియోగం జరిపారు. సాయంకాలం నవావరణ పూజ,చతుషష్టి ఉపచార పూజ,సహస్రనామార్చనలు,మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ స్వరూప సువాసిని పూజ,మంత్ర పుష్పములు,తీర్థప్రసాద వినియోగం చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు,పురోహితులు,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ పర్యాటక రంగానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుకు కృషి

**ఎంపీ చామల**

**ఆలేరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



తెలంగాణ పర్యాటక రంగానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం అమెరికా పర్యటనలో ఉన్న ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డి కి ఆలేరు మండలం బహదూర్‌పేట గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు కొండం పవన్ కుమార్‌రెడ్డి ఘనంగా స్వాగతంపలికారు.ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి,సంప్రదాయాలు,పర్యాటక రంగానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు.దీనికి స్పందించిన ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు,గ్రామీణ ప్రాంత కలలకు,పర్యాటక రంగానికి ఎంత కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

## శ్రీ సరస్వతీ మాతగా దుర్గమ్మ

**రాజాపేట , సెప్టెంబర్ 29 ,ప్రభాతవార్త:**



శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం దుర్గా అమ్మవారు శ్రీ సరస్వతి మాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నుల పంపిణీ చేశారు.రాజపేట జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారి వద్ద మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు దంపతులు పూజలో పాల్గొన్నారు.అన్నదానం వంటకు సహకరించిన శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఉప్పల రమేష్,నంగునూరు రాజులను చేనేత శాలువలతో నిర్వాహకులు సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి నంగునూరు సోమయ్య ఆధ్వర్యంలో భజన కార్యక్రమం జరిగింది.

# గ్రామ డప్పు కళాకారులకు 51 డప్పులను బహుకరణ

*నూతనకల్.. సెప్టెంబర్ 29 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని డప్పు కళాకారులకు 51 డప్పులను గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న సామ సవేందర్ రెడ్డి సోమవారం బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలకు, ఆప్యాయతలకు ముగ్దుడనై గ్రామంలోని డప్పు కళాకారులకు చేయూతనందించాలనే సదుద్దేశంతో వారికి డప్పులను బహుకరించడం జరిగిందని వారు తెలిపారు. ఉపాధ్యాయుని బృహత్తర దాతృత్వాన్ని గ్రామస్తులు కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ధర్మాలపు వెంకటమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గాడుదుల రజిత లింగరాజు, మాజీ సర్పంచ్ ఇరుగు లింగమ్మ, మాజీ ఉపసర్పంచులు ఇరుగు



వీరస్వామి, ధర్మారపు రాములు, ఇరుగు సాలయ్య, గ్రామ ప్రజలు ధర్మారపు మహేష్, కోమ్మనబోయిన అశోక్, సూరారపు శ్రీను, దంతాల శ్రీను, కొంగల భిక్షం, ఇరుగు నాగయ్య, పెద్ద మేతరి కంచనపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న జాజిరెడ్డిగూడెం వంగమర్తి ఏరు

*జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 29 (ప్రభాత వార్త)*

హైదరాబాద్ మహానగరంలో కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా మూసి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీని ప్రభావంతో జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం వంగమర్తి మూసి ఏరు గత వారం రోజులుగా వరద ముంపుతో ఉధృతంగా ప్రవహిస్తోంది. నీటి ఒత్తిడిని తగ్గించేందుకు అధికారులు జాగ్రత్త చర్యలతో మూసి ప్రాజెక్ట్ అన్ని గేట్లు పూర్తిగా ఎత్తివేయడం జరిగింది. దీంతో పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పండుగ మరియు సెలవులు కావడంతో ప్రయాణికులు మూసి ప్రాజెక్ట్ పై ఆహ్లాదకరమైన వాతావరణంను ఆస్వాదిస్తున్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తి నారీ స్వశక్తి పరివార్ ప్రోగ్రాం నిర్వహణ

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 29(ప్రభాత వార్త)*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్తంగా నిర్వహిస్తున్న (ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అభియాన్) కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్వపల్లి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్ నాయక్ మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మానసిక, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని, రక్తపోటు, మధుమేహం, దంత, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు, రక్త హీనత, టీబీ, ప్రత్యేక నిపుణులతో పరీక్షలు, మాతా శిశు సంరక్షణ, స్థానికంగా లభించే పౌష్టికాహార తెలియ పరచడం మొదలగు విషయాల గురించి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సేవలు ఆరోగ్య శాఖ, మాతా శిశు సంక్షేమ శాఖ ద్వారా లబ్ధి దారులకు అందే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. తదుపరి స్పెషలిస్ట్ డాక్టర్ శ్రావణి ప్రత్యేక వైద్య నిపుణురాలు గర్భిణీ లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్, లలిత, నర్సింగ్ ఆఫీసర్ సునీత, కళమ్మ ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*నాగారం సెప్టెంబర్ 29 ప్రభాత వార్త.*

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తీరొక్క రంగుల పూలతో బతుకమ్మ వేడుకలను మహిళలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి గంగమ్మ ఒడ్డుకు చేర్చారు మహిళలు బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు మహిళల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పొదిల సుభద్ర నరేష్ గ్రామస్తులు మామిడి శ్రీను సుధా గాని ఉమేష్ వే ర్పుల శ్రీకాంత్ కమటం రాకేష్ పొదిల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పూలలో సంప్రదాయం - యువతలో శ్రద్ధా భావం

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్29(ప్రభాత వార్త)*



జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి-నకిరేకల్ హైవేపై సద్దుల బతుకమ్మ కోసం తంగేడు పువ్వులు తెచ్చుకోవడంలో యువకులు వినూత్న మార్గం ఎంచుకున్నారు. హైవే రెండు వైపులా ఎత్తుగా పెరిగిన చెట్లపై పువ్వులు అందక, ట్రాక్టర్‌ను చెట్టు పక్కన ఆపి దానిపైకి ఎక్కి పువ్వులు కోసారు. ఈ దృశ్యం చూసిన బాటసారులు, స్థానికులు యువకుల తెలివితేటలపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగ పూల పట్ల ఉన్న విలువ, సంప్రదాయాల పట్ల యువత కృషిని అందరూ అభినందించారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*తిరుమలగిరి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాలతో పాటు గ్రామాలలో సోమవారం నాడు సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మను మహిళలు వివిధ రకాల పువ్వులతో పేర్చి సాయంత్రం టైమున ఆటపాటలతో అలరించారు అమావాస్య నుండి మొదలుకొని తొమ్మిది రోజులపాటు తొమ్మిది రకాల బతుకమ్మలను తయారుచేసి ఆటపాటలతో ఆడి నిమజ్జనం చేసి సోమవారం అష్టమి నాడు సద్దుల బతుకమ్మగా పేర్చి మహిళలు ఆటపాటలతో ఆడారు బతుకమ్మను తంగేడు గునుగు చామంతి బంతి పువ్వులు సోకు పువ్వులు టేకు పూలతో పేర్చి తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మపై గౌరమ్మను చేసి మహిళలు ఇంటి వద్ద ప్రత్యేక పూజలు చేసుకుని చెరువులు కుంటల వద్ద బతుకమ్మలను తీసుకువచ్చి ఆటపాటలతో ఆడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు ఎక్కువ దోమ నుండి నిద్రలేచి తలంటు స్నానాలతో పాటు ప్రత్యేకంగా పిండి వంటకాలు చేసుకొని అమ్మవారికి సమర్పించారు అనంతరం చెరువులు కుంటల వద్ద చిన్ననాటి స్నేహితులతో కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఒకరికొకరు ఆ లింగాలను చేసుకొని దసరా శుభాకాంక్షలు ముందస్తుగా తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ ఆమె బతుకమ్మ ఎత్తుకొని మహిళలతో ఆటపాటలతో అలరించారు వివిధ గ్రామాలలో ప్రత్యేక అధికారులు చెరువులు కుంటల వద్ద డి జె లైటింగ్స్ ఏర్పాటు చేశారు తిరుమలగిరి మున్సిపాలిటీలో చెరువులు కుంటలు మరియు మార్కెట్ యార్డులో మహిళలు బతుకమ్మను ఆడారు ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు మున్సిపాలిటీ వారు మహిళలకు అన్ని విధాలుగా డీజే లైటింగ్ తో ఏర్పాటు చేసి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడేలా మహిళలు ఆటపాటలతో అలరించారు.




## సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

*తిరుమలగిరి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త.*



దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 8వ రోజు సోమవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా అర్చకులు భాస్కర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు ఆ సరస్వతి అమ్మవారి అనుగ్రహం ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు వై నరేష్ రాపాక సోమేశ్ జమ్మిలాల్ నవీన్ కిరణ్ కందుకూరి అంబేద్కర్ మల్లేష్ కమిటీ నిర్వాకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే



తిరుమలగిరి సెప్టెంబర్ ప్రభాతవార్త. తిరుమలగిరి తాసిల్దార్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించాలని ఉన్నందున మండలంలోని అధికారులను తాసిల్దార్ బి హరిప్రసాద్ వారి సమక్షంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు మొదటి రోజు అయినందున అర్జీలు ఏం రాలేదని మునుముందు మండలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ప్రతి సోమవారం అర్జీలను తాసిల్దార్ కార్యాలయంలో ఇచ్చి రసీదు పొందవచ్చునని వారు చెప్పారు బాధితునికి ఏ శాఖపై ఫిర్యాదు వస్తే ఆ శాఖ అధికారులతో మాట్లాడి వెనువెంటనే సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జానీ మహ్మద్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఏపీఎం లక్షి ్మ పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో

### తుంగతుర్తి లో ఫ్లెక్సీల తొలగింపు

*తుంగతుర్తి . సెప్టెంబర్ 29 ప్రభాతవార్త.*



ఎన్ని కలఎలక్షన్ కోడ్ అమలు లోకి రావడంతో మండల కేంద్రంలో సోమవారం అధికారులు వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం ఎంపీడీవో శేషు కుమార్ ఎం పి ఓ సందీప్ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త :*

ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఎంపీపీలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, నోడల్ అధికారులు, స్థానిక స్థాయిలో ఎం సి సి అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో



పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్స్, కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భాస్కర్ రావు, జెడ్పి సీఈవో శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, చౌటుప్పల్ భువనగిరి కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవోలు సంబంధిత అధికారులుఅధికారులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాలు ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త*

: పల్లె దవఖానాలకు వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో పల్లె దవాఖాన ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపల్లె దవాఖాన కి సిబ్బంది సమయానికి వస్తున్నారా అని ఎం ఎల్ ఎచ్ పి, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి కి ఎంత మంది ప్రజలు వస్తున్నారని తెలుసుకున్నారు. గ్రామంలో ఏమైనా విష జ్వరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ పల్లె దవాఖాన పరిధిలో గత నెలలో ఎన్ని డెలివరీలు జరిగాయని వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ నెలలో ఎన్ని ఈ డి డి లు ఉన్నాయి, వాళ్ళు రెగ్యులర్ గా చెకప్ కి వస్తున్నారా, గర్భిణీ స్త్రీలతో



రెగ్యులర్ గా ఫోన్ లో మాట్లాడాలని, నార్మల్ డెలివరీ కోసం వారిని ప్రోత్సహించాలన్నారు. అనంతరం వడ పర్తి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరీ అయ్యాని, ఎన్ని నిర్మాణంలో ఉన్నాయని. వాటి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయ అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధంకండి

సిపిఐ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన గన్నా చంద్రశేఖర్

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త):*

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచేందుకు కావలసిన వ్యూహాన్ని రచించుకోవాలని కలిసి వచ్చే రాజకీయ శక్తులతో ఫ్రంట్ గా ఏర్పడి స్థానికల ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం బొమ్మగాని ధర్మ బిక్షం భవన్ లో జరిగిన ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకునేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే కలిసి వచ్చి శక్తులతో ముందుకు సాగాలని తద్వారా పార్టీ బలోపేతానికి బలమైన ప్రయత్నాలు చేయాలని ఎంపీటీసీ, జడ్పీటీసి మరియు సర్పంచ్ ఎన్నికల్లో సాధ్యమైన ఎక్కువ కేంద్రాలలో పోటీ చేసి పార్టీ యొక్క విస్తరణలో భాగంగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన సూచించారు. గతంలో గెలిచిన స్థానాలతో పాటు గతంలో రెండవ స్థానంలో నిలిచిన అన్ని స్థానాల్లో కూడా పోటీ చేయాలని ఆదీవల





కాలంలో తుంగతుర్తి నియోజకవర్గంలోనూ కోదాడలో హుజూర్నగర్ నియోజకవర్గంలో పార్టీ విస్తరించిందని అందుకు తగ్గట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా పార్టీని మరింత విస్తృత పరచాలని ఆయన కోరారు. సమావేశానికి బద్దం కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లావుల రాములు ధూళిపాళ ధనుంజయ నాయుడు యల్లంల యాదగిరి మేకల శ్రీనివాసరావు మండవ వెంకటేశ్వర్లు బత్తినేని హనుమంతరావు, పోకల వెంకటేశ్వర్లు ఎస్కే లతీఫ్ బూర వెంకటేశ్వర్లు సాయిబెల్లి దేవరం మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తగు చర్యలు తీసుకుంటాం

• *జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.*

సూర్యాపేట, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త): ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తగు చర్యలు తీసుకొంటామని. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదినికి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర అధికారులతో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లాకు సంబంధించి ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్ ,వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ. జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ,సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదటి విడతన 11 మండలాల్లో 112 ఎం పి టి సి లకు, రెండవ విడత 12 మండలాల్లో 123 ఎంపిటి స్థానాలకు ఎన్నికలు ఉంటాయని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతన సూర్యాపేట డివిజన్ లోని 249 గ్రామ పంచాయతీలు, 2 వ విడత కోదాడ, హుజూర్ నగర్ డివిజన్లకు సంబంధించి 239 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని ఖచ్చితంగా పాటించేలా గ్రామ పంచాయతీ వరకు ఆదేశాలు పంపడం జరిగిందని, ఎన్నికలకు నియమించబడిన ఆర్ ఓ,ఏ ఆర్ ఓ లతో సమావేశం నిర్వహించామని, ఎన్నికల విధులు నిర్వహించేందుకు తగినంత సిబ్బంది ఉన్నారని, అలాగే తగినన్ని బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని, ఆర్ ఓ,ఏ ఆర్ ఓ, స్టేజీ 1,2 అధికారులకు ఎన్నికల శిక్షణ పూర్తి చేశామని, ఎన్నికల సామగ్రి పంపిణీకేంద్రం, రెసిప్షన్ కేంద్రాలు గుర్తించామని తెలిపారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సైతం గుర్తించామని, ఎన్నికల నిర్వహణకు తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ఇంటర్ స్టేట్ బార్డర్ చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని ,జిల్లాలో ఉన్న 2 బోర్డర్ చెక్ పోస్టులు పటిష్టపరుస్తామన్నారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల పై ఈ నెల 30 న రాజకీయ పార్టీ ప్రతినిధుల తోసమావేశం, నిర్వహించనున్నట్లుకలెక్టర్, వివరించారు. అదనపు కలెక్టర్ కె. సీతారామరావు, ఎస్ పి కె. నరసింహ, జెడ్ పి సి ఈ ఓ వి వి అప్పారావు, డి పి ఓ యాదగిరి ,తదితరులు హాజరయ్యారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

చౌటుప్పల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్తచౌటుప్పల్ మండలంలో భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి కోరారు. సోమవారం చౌటుప్పల్ సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా పత్తి సాగుచేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. భారీ వర్షాల కారణంగా పత్తి చేను పూత, కాయలు రాలిపోయాయని, వెంటనే ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో నష్టపోయిన పత్తి పంటలను అంచనా వేసి ఎకరాకు ఇరవై వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడత రామలింగం, రొండి నరసింహ, బత్తుల సుధాకర్, టంగుటూరి రాములు, బెదరకోట యాదయ్య, దాసరి అంజయ్య ు పాల్గొన్నారు





## తగ్గిన జీఎస్టీ బోర్డులు ప్రతి దుకాణంలో ఏర్పాటు చేయాలి

కొడారి వెంకటేష్ వినియోగదారుల సంఘం అధ్యక్షులు

*భువనగిరి సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం, వివిధ వస్తువులపై తగ్గించిన జీఎస్టీ వివరాలను తెలిపే బోర్డులను అన్ని దుకాణాల్లో ఏర్పాటు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు ( ప్రిన్స్ మెడికల్ హాల్, అపోలో ఫార్మసీ) దుకాణాలను సందర్శించి, తగ్గించిన జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) బోర్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సుమారు 400 రకాల వస్తువుల పై తగ్గించిన జీఎస్టీ, సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చిన కారణంగా పాత నిల్వ ఉన్న వస్తువులను దుకాణదారులు తగ్గించిన జీఎస్టీ ప్రకారమే అమ్మకాలు జరుపాలని, లేనిచో వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1915, లేదా వాట్సాప్ నెంబర్ 8800001915 కి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఫిర్యాదు చేసిన వివరాలు కేంద్ర ప్రభుత్వానికి చేరుతాయని ఆయన అన్నారు. పాత స్టాక్ విషయంలో వచ్చే నష్టాన్ని దుకాణాల యజమానులు లేదా కంపెనీ యాజమాన్యాలు భరించాలని ఆయన అన్నారు. ప్రతి రోజు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, తగ్గిన జీఎస్టీ వివరాలు తెలుసుకొని, తగ్గిన జీఎస్టీ ప్రకారం వస్తువులను కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

## జాతీయ సాహితీ పురస్కారాన్ని అందుకున్న ఉప్పుల వెంకన్న

*తుంగతుర్తి. సెప్టెంబర్ 29. (ప్రభాత వార్త*



గత కొన్ని సంవత్సరాలుగా అభి అనే కలం పేరుతో అక్షర సేవలు చేస్తున్న ఉప్పుల వెంకన్న ను గుర్తించి జాతీయ సాహితీ కిరీటి పురస్కారాన్ని శ్రీ శ్రీ కళావేదిక సాహితీ కిరీటి పురస్కార నిర్వాహకులు అందజేశారు సోమవారం హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియంలో నిర్వహించిన తెలుగు సాహితీ పురస్కార ఉత్సవంలో భాగంగా కవి సినీ గేయ రచయిత కంటెంట్ రహి టర్ వెంకన్నను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో అందించారు ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్ జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణ్ నిర్వాహకులు అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు

## ఆట పాటలతో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 29(ప్రభాత వార్త) తెలంగాణ అస్తిత్వంను ప్రపంచ నలుమూలల ఎలిగెత్తి చెప్పన్న గడ్డి పూల పండుగ బతుకమ్మను తొమ్మిది రోజులుగా వివిధ రకాల పూలతో అలంకరించి ఆ పూలల్లో ఆడపడుచులు అమ్మ వారిని ఈ రోజు గౌరీ మాతగా కొలుచుకొని కొత్త కోడళ్ళు ఆడపడుచులు మంగళ్యాం కాపాడి అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని పుట్టిన ఇంటికి పూరికి మంచి జరగాలని కోరుకుంటూ చిన్న నాటి స్నేహితులు ఆత్మీయులతో కలిసి డిజే పాటలతో బాధలు అన్ని మరిచి పోయి సద్దుల బతుకమ్మను జాజిరెడ్డిగూడెం మండలంలో వివిధ గ్రామాలలోని కుంటలు చెరువులు ట్యాంక్ బాండ్ల పై గంగమ్మ ఒడికి భక్తి శ్రద్ధలతో చేర్చారు. ఈ పండుగ సంబురాలలో యువకులు, నాయకులు పిల్లలు, అధికారులు పోలీస్ యంత్రంగాం పాల్గొని కావాల్సి న ఏర్పాటులు చేశారు. మండలం మొత్తం ఆనందోత్సవాలతో శాంతియూత వాతావరణంలో జరుపుకొనేందుకు స్థానిక నాయకులు, గ్రామస్తులు తమ సహకారం అందించారు. యస్. ఐ. ఈట సైదులు అన్ని గ్రామాలలో ఏర్పాటులను పర్యవేక్షి స్తూ సూచనలు చేశారు

## రైతు బజార్ అధికారిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణ కేంద్రంలోని రైతు బజార్లో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న అఫ్జల్ పై కొందరు పాపుల యజమానులు సోమవారం దాడి చేసిన సంఘటనలో స్పృహ తప్పి పడిపోవడంతో స్థానికులు హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేస్తే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగులకు టీఎన్జీవో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాలకు లోబడి విధులు నిర్వహించాలి

### .జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*.సూర్యాపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

:గ్రామపంచాయతీ ,ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాలకు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చెప్పారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చా తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు . అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం ,తదితర అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు ,సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోర్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని స్పష్టం చేశారు.గ్రామపంచాయతీ ,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా వచ్చే సోమ వారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేందుకు సోమవారం జిల్లా కేంద్రానికి రావద్దని విజ్ఞప్తి చేశారు. పీ డీ హౌసింగ్ సిద్ధార్ధ ,సిపిఓ కిషన్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మ, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు , సూపర్డెంట్లు,అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

*నూతనకల్.. సెప్టెంబర్ 29 ప్రభాతవార్త.*

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రంగురంగుల పూలను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ బాజా భజంత్రీలు నడుమ కోలాటాలు, భజనలు చేస్తూ బతుకమ్మ లను బతుకమ్మ ప్రాంగణాలకు చేర్చారు. మహిళలంతా ఒక్కచోట చేరి ఉయ్యాలలు ఊగుతున్న దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదుపరి బతుకమ్మల నిమజ్జనం కొరకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్లను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పాపం మీదే మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి

*భువనగిరి ,సెప్టెంబరు 29 ప్రభాతవార్త:*


నేడు మదర్ డైరీ సంక్షోభంలో కొట్టుమిట్టాడడానికి ప్రధాన కారణం బిఆర్ఎస్ ప్రభుత్వందేనని మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఆరోపించారు సోమవారం ఆయన భువనగిరి పాల శీతలీకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంస్థ మనుగడను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ 201314 మధ్యకాలంలో 10 కోట్ల పైచిలుకు లాభాలలో ఉన్న మదర్ డైరీని నష్టాల వైపు టిఆర్ఎస్ నేతలు నెట్టివేశారని ఆయన ఆరోపించారు. గత దశాబ్ద కాలంలోనే మదర్ డైరీని అప్పుల ఊబిలో దింపి పాడి రైతుల ఉసురు పంచుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2017 16 నుంచి 2023 24 మధ్యకాలంలో మదర్ డైరీ సుమారు 35.15 కోట్ల నష్టాల్లో ఉన్నప్పటికీ, వాస్తవ గణాంకాలను ఆడిట్ లో ఒకరకంగా, బుక్ లో లాభాల బాటలో ఉన్నట్లు తప్పుడు గణాంకాలు సృష్టించారని, ఈ వ్యవహారంపై రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ప్రత్యేక విచారణ జరుపుతున్నారని, నిజా నిజాలు త్వరలోనే బయటపడతాయన్నారు. డైరీ నష్టాల బాటలో ఉన్న సమయంలో వాస్తవ పరిస్థితులు గ్రహించకుండా గత పాలకవర్గ సభ్యులు రాజకీయ స్వార్థం కోసం ఒకేసారి 180 మంది సిబ్బందికి ప్రమోషన్, 235 మంది



సిబ్బందిని పర్మనెంట్ చేయడంతో అదనపు ఆర్థిక భారం పడిందని, మదర్ డైరీ నష్టాలు కూరుకుపోవడానికి తమహాయములో ఎన్నికైన పాలకవర్గ సభ్యులకి ఎటువంటి ప్రమేయం లేదన్నారు. డైరీ వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి అసలు సమస్యను తీసుకుపోవడం జరిగిందన్నారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న మదర్ డైరీ ని కాపాడుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా మంత్రుల సహకారంతో త్వరలో పాలకవర్గ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి కలవడం జరుగుతుందన్నారు. డైరీలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను మరుగునపెట్టి రాజకీయ స్వార్థం కోసం బీఆర్ ఎస్ నేతలు చేసే తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్లు జయశ్రీ ఉప్పల్ రెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి ,పుప్పాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

### .. పోయిరా... బతుకమ్మ మళ్ళీ రా... అంటూ మహిళల నీరాజనాలు..



*.. మిర్యాలగూడ: సెప్టెంబరు 29 ప్రభాతవార్త:*

తెలంగాణ మహిళల పూల పండుగ బతుకమ్మ. దసరాపండుగకు ప్రారంభ వేదికగా ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజులపాటు అన్ని వర్గాల మహిళలు ఆనందోత్సాహాల నడుమ వైభవంగా జరుపుకున్నారు. సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగుల పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చిన మహిళలు తమ సృజనాత్మకత చాటుకున్నారు. ప్రధాన కూడల్లు మైదానాల్లో బతుకమ్మలను ఒక్క చోట పేర్చిన మహిళలు యువతులు చిన్నారులు గుంపులుగా పూల చుట్టూ తిరుగుతూ తెలంగాణ సంప్రదాయ ఆట పాటలతో అలరించారు. ఎంగిలి పూల బతుకమ్మ రోజు వర్షంతో కొంత అసౌకర్యం కలగగా, వాతావరణం అనుకూలంగా ఉండడంతో సద్దుల బతుకమ్మ వేడుకలను హుషారుగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,



బంగారుగడ్డ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, బోటింగ్ పార్క్ ల వద్ద, మిర్యాలగూడ మండలం తుంగపాడు లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూది రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం చిన్నారులు కౌటిల్య, కనిష్క, శ్రావణి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని బంగారుగడ్డ 30 వార్డులో తాజా మాజీ కౌన్సిలర్ కుర్ర చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి చిరంజీవి,నూనె రవికుమార్, లలిత అనిత, ఉప్పలమ్మ, కవిత,రమణ, నాగమణి, స్రవంతి రేణుక, సరిత మనీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 20 వార్డు కోదండ రామాలయంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలను తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలకు బహుమతులను ప్రముఖ వస్త్రాల అధినేత కట్ల లక్ష్మి ఉపేందర్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి బండారు నరసింహ బొజ్జమోహన్ రెడ్డి గార్లపాడు పండిత్ రెడ్డి మొదటి రవీందర్ రెడ్డి కిషోర్ రెడ్డి నంద్యాల కర్ల సాగర్ రెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహిళలు, పోయిరా బతుకమ్మ పోయిరా..... మళ్ళీ రా బతుకమ్మ మళ్లి రా అంటూ పూల బతుకమ్మలను చెరువులు కుంటల్లో నిమజ్జనం చేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

*తుంగతుర్తి. సెప్టెంబరు 29 ప్రభాతవార్త:*



బతుకమ్మ నుండి 9 రోజులు గౌరమ్మను పూజించి తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా మహిళలు సోమవారం ఘనంగా పూజించారు తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆయా గ్రామాలలోని చెరువులు కుంటల వద్దకు చేరుకొని ఆటపాటలతో బతుకమ్మను పూజించారు మహిళలు రంగురంగుల పూలు సేకరించి ఒకరితో ఒకరు పోటీపడి బతుకమ్మను పెద్దగా పేర్చడం గమన అర్హం నేటితో బతుకమ్మ పండుగ పూర్తి కావడంతో గ్రామాలలో కోలాహలం కొంతమేర తగ్గనుంది

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:*

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోడి శివ అన్నారు. జిల్లా కేంద్రంలోని 25 వార్డులో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని నాలుగో వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద సోమవారం మహా చండీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండీ హోమం అనేది పవిత్రమైన శక్తివంతమైన హోమం అని, జీవితంలో అడ్డంకులు తొలగడానికి శత్రువులపై విజయం సాధించడానికి కోరికలు నెరవేరడానికి శుభప్రదమైందని అన్నారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు నేతి సురేష్, పెండ్యాల మణి కుమార్, నేతి వేణు, శ్రీ రామదాసు ప్రశాంత్, శబరీ, మహేష్, సాయి,నరేష్, పవన్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలను దృష్టిలో ఉంచుకునే హత్య

**కుసుమవారిగూడెం గ్రామం సమీపంలో జరిగిన హత్య కేసులో పది మంది నేరస్తుల అరెస్టు, రిమాండ్.జిల్లా ఎస్పీ నరసింహ.**

*సూర్యాపేట, సెప్టెంబర్29, ప్రభాతవార్త:*

పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని కుసుమవారిగూడెం సమీపంలో ఈ నెల 27న రాత్రి జరిగిన హోటల్ వద్ద వ్యక్తిని హత్య చేసిన కేసులో పది మందిని అరెస్టు రిమాండ్ చేసినట్టు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఐదేళ్ల క్రితం సూర్యాపేట పట్టణంలోని అన్నాదురై నగర్‌కు చెందిన ఫ్లవర్ డెకరేషన్ చేసే పెద్ది లింగస్వామికి, మృతుడు చారగండ్ల శివకుమార్ ఘర్షణ జరిగింది. ఆ సమయంలో శివకుమార్‌పై హత్యాయత్నం సైతం చేయగా పెద్ది లింగస్వామిపై కేసు నమోదైంది. అప్పటి నుంచి పెద్ది లింగస్వామి శివకుమార్‌పైపగ,పెంచుకున్నాడు. ఈ నెల 26న మధ్యాహ్నం మృతుడు చారగండ్ల శివ, పెద్ది లింగస్వామికి సూర్యాపేట పట్టణంలోని పూల సెంటర్ వద్ద ఘర్షణ జరిగింది. పెద్ది లింగస్వామి పాత కక్షలు మనసులో పెట్టుకొని, తన స్నేహితులు అయిన రౌడీ షీటర్ మాతంగి మధు, వారి స్నేహితులు కొంత మంది కలిసి శివకుమార్ హత్య చేయాలని ప్లాన్ వేసి, పథకం ప్రకారం మాతంగి మధుతో సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో శివకుమార్‌కు ఫోన్ చేయించి కుసుమవారిగూడెం వైన్ షాప్ దగ్గర గొడవ అవుతుంది మాట్లాడేది ఉందని రమ్మని పిలుస్తాడు. శివకుమార్ కుసుమ వారిగూడెం రోడ్డు లో వైన్ షాప్ ఎదురుగా ఉన్న విజయ్ హోటల్ వద్ద రాత్రి 10గంటల సమయంలో వెళ్లి మందు తాగుతుండగా నేరస్తులు పెద్ది లింగస్వామి, అతని స్నేహితులు మాతంగి మధు, వారి స్నేహితులు కొంత మంది కలిసి మారణాయుధాలతో దాడి చేసి, కత్తులు, గొడ్డళ్లతో తలపై విచక్షణా రహితంగా నరికి హత్య చేశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు నింధితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి సోమవారం పది మంది నింధితులను అదుపులోకి తీసుకొని



విచారించగా నేరం ఒప్పుకున్నారు. కాగా హత్యకు గురైన శివకుమార్‌తో పాటు నింధితులపై రౌడీ షీటర్స్ ఉన్నాయి. నింధితుల నుంచి ఒక స్కూటర్, మూడు మోటార్ సైకిళ్లు, మూతు కత్తులు, రెండు గొడ్డళ్లు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కేసులో మొత్తం 12 మందిపై కేసు నమోదు. హత్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వాళ్లు మొత్తం 12 మందిపై పోలీసులు కేసునమోదు చేశారు. ఇందులో ప్రధాన నిందితుడు పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన మాతంగి మధు అలియాస్ కర్రీ మధు, పెద్ది లింగస్వామి, పట్టణంలోని సీతారాంపురంకు చెందిన చెవుల నరేష్, జేజేనగర్‌కు చెందిన జక్కి సతీష్, కేసారం గ్రామానికి చెందిన బాషపంగుల సతీష్, తాళ్లగడ్డకు చెందిన నేరేళ్ల శ్రీరాములు, అన్నదురై నగర్‌కు చెందిన గువ్వల తరుణ్‌కుమార్, కేసారం గ్రామానికి చెందిన సూర రామచంద్రు, కట్టంగూరు మండలం అయిటిపాముల గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటేష్, ఇందిరమ్మ కాలనీకి చెందిన,జెల్లా.ఉదయ్‌కుమార్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరైన జేజేనగర్‌కు చెందిన జక్కి అనిల్, పట్టణంలోని కృష్ణటాకీస్ దగ్గర గల వర్రె రామకృష్ణలు పరారీలో ఉన్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ హత్యలో పాల్గొన్న ప్రధాన నింధితుడు మాతంగిపై తొమ్మిది కేసులు ఉండగా మరో ఏడుగురిపై కూడా గతంలో పలు కేసుల్లో ఉన్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రవీందర్‌రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలందరికీ సత్వర న్యాయాన్ని అందించడమే కాకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మంద సంగీతరావుకు మంజూరైన రూ,,28,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, మంద సైదులు, తిప్పన రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, గజ్జల నర్సి రెడ్డి, మంద రమేష్, మచ్చ నాగరాజు తదితరులు ఉన్నారు.

# నవంబర్ ll వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

**.. అధికారులు తూ.చా తప్పకుండా పాటించాలి**

**. వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి రద్దు**

**. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 29 :*

రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల



షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చా తప్పకుండా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు . ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు పక్కగా పని చేయాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని



ఆదేశించారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోయార్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా వచ్చే సోమ వారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేందుకు సోమవారం జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.

## జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని**

*భువనగిరి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త్రాష్టంలో*



రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు.స్థానికసంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు ఆదేశించారు,హైదరాబాదు నుండి స్టేట్ ఎలక్షన్ కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల నియమావళి అనుసరించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కగా అమలు చేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు,ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏసీపి రాహుల్ రెడ్డి ,రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు

## ఊరు వాడలలో సద్దుల బతుకమ్మ సంబరాలు.

*భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

:తెలంగాణ ప్రాంతంలో అతి ప్రాచీనమైన పండుగ అయిన సద్దుల బతుకమ్మ మున్సిపల్ కేంద్రంలో గ్రామ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభోగంగా నిర్వహించారు,రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపుప్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను చెరువులో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు.ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ.



## ఘనంగా ముగిసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

ఆలేరు కు చెందిన ఎస్ ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు 50 మంది యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లిలో ఏడు రోజులపాటు స్వచ్ఛ భారత్,చెట్టు నాటడం,మురికి కాలువలు శుభ్రం చేయటం,దారికి ఇరువైపులా అడ్డంగా ఉన్న కంపచెట్లు తొలగించడం, రోడ్లపై ఉన్న గుంతల్ని కూల్చడం, మూఢనమ్మకాలు, విద్య ఆవశ్యకత, ప్రభుత్వ పథకాలన్నీ అర్హులకు అందేలా సర్వే నిర్వహించడం లాంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి సోమ వారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నరసింహ గౌడ్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే జూనియర్ కళాశాల స్థాయిలో మంచి ప్రతిభను కనబరుస్తున్న కళాశాల విద్యార్థులని అభినందించారు.డాక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ అమ్మని, ఉపాధ్యాయుని, ప్రకృతిని ఎప్పుడు మర్చిపోవద్దు అన్నారు. వారికి ఎప్పుడూ రుణపడి ఉంటారన్నారు. గ్రామంలోని ప్రజల ద్వారా సేవా



కార్యక్రమాలను పర్యవేక్షించి విద్యార్థులు కనబరిచిన ఉత్తమ ప్రతి పని అభినందిస్తూ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో ప్రైవేట్ కళాశాల ఎస్ ఆర్ కళాశాలలో మాత్రమే నిజాయితీ,నిబద్ధతో,క్రమశిక్షణతో పని చేస్తారని అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చైర్మన్ కమటం రమేష్ మాట్లాడుతూ సేవాహి పరమో ధర్మః సమాజానికి సేవ చేయడమే గొప్ప ధర్మమన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలను ఆకట్టుకున్నాయి ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం, సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు.ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సంధిలారాజు,సింగం అనిల్‌కుమార్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.గ్రామస్తులు చింతపండు ప్రభాకర్,కీసరి వెంకటేష్,ఆడెపు నవీన్, సూర శ్రీనివాస్,పంచాయతీ సెక్రెటరీ వాకిటి భాను,కారో కార్ సత్య నారాయణ సిబ్బంది చల్లూరు భాను వివిధ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

**నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రంగురంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ప్రధాన వీధుల్లో ఒకచోట పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలను నిర్వహించారు.నడిగూడెం,రామాపురం,చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం, చాకిరాల,సిరిపురం,తెల్లబెల్లి,వల్లపురం తదితర గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి.ఎంగిలి పువ్వుతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగిశాయి. అనంతరంబతుకమ్మలను చెరువుల్లో, కాలువల్లో నిమజ్జనం చేశారు.తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**చలివేదుల రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజల తో ప్రారంభమైన సంబరాలు**

**రాజాపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



రాజాపేట మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం అన్ని గ్రామాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తంగేడు, గునుగు, ముచ్చాలు, బంతి చామంతి ఇతర అందుబాటులోని పూలను సేకరించి అందంగా పోటాపోటీగా బతుకమ్మలను పేర్చారు.బతుకమ్మలను ఆలయ ప్రాంగణంలో ప్రధాన కోడళ్ళలో, పాఠశాల మైదానాలలో విశాల ప్రదేశాలలో ఒకచోట ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. కోలాటంతో చప్పట్లతో నృత్యాలతో పాటలు పాడుతూ ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాలలో పలు కారణాల వల్ల నివసిస్తున్న స్థానికులు బంధువులు, ఆప్తులు గ్రామాలకు చేరుకొని సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అర్ధరాత్రి వరకు పండుగ ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం సమీపచెరువులు, కుంటలు, కాల్వలలో నిమజ్జనం చేశారు. ప్రసాద వితరణను మహిళలు చేపట్టారు. సద్దుల బతుకమ్మ ప్రారంభం సందర్భంగా రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ బతుకమ్మలకు, గౌరమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రదక్షణలు చేశారు. మహిళలకు ఆశీర్వచనం చేసిన అనంతరం సద్దుల బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి.

## మోటకొండూర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**మోటకొండూర్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



మోటకొండూర్ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే పండుగ బతుకమ్మ పండుగ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత ఆధ్వర్యంలో భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ముఖ్య కూడళ్ల వద్ద బతుకమ్మలను ఒకే దగ్గర చేర్చి ఆటపాటలతో ఆడిపాడారు.కోలాట నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సంబరాలు సోమవారం సద్దుల బతుకమ్మతో ముగుశాయి.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మోటకొండూరు మండల కేంద్రంలో పాటు మండలంలోవివిధ గ్రామాలలో ఎక్కడ చూసినా బతుకమ్మ పాటలే వినిపించాయి.ఈ ఏడాది అష్టమి నవమి ఒకే రోజు వచ్చాయి దీంతో కొన్నిచోట్ల 29వ తేదీ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు మరికొన్నిచోట్ల 30వ తేదీన సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపు కుంటున్నారు బతుకమ్మ ఉత్సవానికి ఘనమైన ముగింపు పలుకుతుంది సద్దుల బతుకమ్మ పండుగ చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా మహిళలు, చిన్నారులు సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య తల్లి అంబటి శివ రత్నమ్మ మరణించడంతో ఆమె మృతదేహానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం చెన్న కిష్టయ్య ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి,ఆర్.ఎం.పి వైద్యుల రాష్ట్రగౌరవ అధ్యక్షుడు హనుమంత రావు,పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, మండల గ్రామీణ వైద్యులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి

**తుర్కపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఏఏ దశలో ఉన్నాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులు అందరు త్వరగా ఇండ్ల నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ లేక బురద మయంగా మారిన వీధులు

**మునగాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



గ్రామాల్లో డ్రైనేజీలు లేక బురద మయంగా మారిన వీధులతో ప్రజలు నడవలేని పరిస్థితి దాపరించింది.ఒకపక్క సీజన్ వ్యాధులతో గ్రామాలు అతలాకుతలం అవుతున్న తరుణంలో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్ట క ప్రజలు బిక్కు బిక్కు మంటు జీవనం కొనసాగించాల్సి న పరిస్థితి దాపురించింది. ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాల పారిశు ధ్యంపై చూసీ చూడనట్లు వ్యవహరించడంతో గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా తయారు కావడంతో మండలంలోని గ్రామా ల పరిస్థితి దయానియంగా మారింది.మండల పరిధిలోని తాడువాయి, కలుకోవ, నారాయణగూడెం, విజయరాపురం,రేపాల,జగన్నాథపురం తదితర గ్రామాల్లో వీధులు బురద మయంగా మారి నాయని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## రాజాపేట గోపాల్ చెరువు లకు నీళ్లు మళ్లించిన డిఈ రూప్లా బృందం

**రాజాపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



రాజాపేట పరిధిలోని గోపాల్ చెరువుకు నీళ్లు మళ్లించేందుకు సోమవారం డీఈ రూప్లా నాయక్ బృందం ప్రత్యేక చర్యలు చేపట్టారు.వెంకటాద్రి చెరువు అలుగు నీటిని మళ్లించేందుకు ఇసుక బస్తాలను రైతులతో కలిసి రూప్లానాయక్ మోసారు. సద్దుల బతుకమ్మ పండుగరోజు కూడా ఆయన వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ కృష్ణతో కలిసి పనిచేశారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చెప్పిన వెంటనే ఆయన ఆచరించడంతో గోపాల్ చెరువులకు రావడం మొదలైంది.ఈ విషయంపై ఆర్ఎస్ఎస్ మండల శాఖ అధ్యక్షులు గౌట లక్ష్మణ్,మాజీ సర్పంచి అంకతి బాలయ్యలు డిఈ రూప్ల నాయక్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## వృద్ధులకు సన్మానం

**నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



స్థానిక సి ఎస్ ఐ చర్చిలో సోమవారము స్త్రీల మైత్రి పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఆర్. రవీందర్ వృద్ధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టరేట్ సెక్రటరీ థామస్ బోరుగడ్డ, కరుణాకర్, సుదీప్, సుధా, సృజన్, శ్యామల, లక్కీ, విజయ, చారి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో అభిషేకములు , సప్త హారతులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 29



సకల శుభాలను అందించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను మండల మంతట ఘనంగా నిర్వహిస్తున్నారు. వివిధ ఆలయాలు, ప్రత్యేకంగా అలంకరించిన మండపాలలో అమ్మవారికి ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వివిధ రూపాలలో అమ్మవారిని అలంకరిస్తున్నారు. నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మూలవిరాట్ స్వరూపిణి అయిన పార్వతీదేవికి శాస్త్రోక్తంగా ప్రతిరోజు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అభిషేకములు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారు సరస్వతి రూపంలో దర్శనమిచ్చారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృత, సుగంధ ద్రవ్య,పుష్ప,కనక అభిషేకములు ఘనంగా నిర్వహించారు. అనంతరం సప్త హారతులతో అమ్మవారిని స్తుతించారు. ఆలయంలో కొలువై ఉన్నటువంటి ఆంజనేయ స్వామి విగ్రహానికి గ్రానైట్ బండలు, గ్రిల్స్ చేయించిన పట్టణానికి చెందిన యాద వెంకన్న సునీత దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ దంపతులు పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ, అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ,ధర్మకర్తలు జేరిపోతుల పద్మ,తెలుసురి సత్తమ్మ, భక్తులు వేముల లక్ష్మి ్ర, రజిత, దుర్గా,సుజాత,వేముల మాధవి తదితర మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిరోజు మూల విరాట్ విగ్రహానికి నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు మరియు ఆలయ చైర్మన్ కోరారు.

## వేలం పాట ఎలా నిర్వహిస్తారు....?

**బకాయి సొమ్ము వసూలు తర్వాతనే పాట నిర్వహించాలి...**

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 29** గత పాఠశాల బకాయి సొమ్ము వసూలు చేయకుండానే మళ్లీ వేలంపాట ఎలా నిర్వహిస్తారని మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళ్లగా మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో చెరువు గట్టు ఆర్చి వద్ద కొబ్బరికాయలు



అమ్ముకునేందుకు ప్రతి ఏటా టెండర్లు నిర్వహిస్తారు కాగా గత కొన్ని సంవత్సరాలుగా బకాయిపడి ఉన్న టెండర్ దారుల నుంచి పూర్తి డబ్బును వసూలు చేయకుండానే మళ్లీ వేలంపాటకు సిద్ధమవుతున్నారని తెలవడంతో కొందరు గ్రామ ప్రజలు ఈ విషయమై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.నేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో కొబ్బరికాయ వేలంపాట నిర్వహిస్తున్నందున గ్రామపంచాయతీకి ఇదివరకే 43 లక్షల 50 వేలు పాటదారులు బకాయి పడి ఉన్నారు అయినా కూడా గ్రామపంచాయతీ రికవరీ చేయకుండా వేలంపాట నిర్వహిస్తుందని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. నేడు తలపెట్టిన వేలంపాట రద్దు చేయాలని కలెక్టర్ కు చెరువుగట్టు రోడ్డు దుకాణదారులంతా దరఖాస్తు చేసారు.దరఖాస్తు ఇచ్చిన వారిలో రేగట్టె.శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల మధుసూదన్, రెడ్డి నల్ల చంద్రశేఖర్, నల్ల సర్దార్, వడ్డేపల్లి లింగస్వామి, మేడి యాదమ్మ ,ఎస్ కే ఫాతిమా, వనం శంకర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పెన్నులు పుస్తకాల పంపిణీ

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 29** మండలంలోని మాండ్ర గ్రామంలో లారి అసోషియన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, నవగ్రహా మండపం, అమ్మవారికి అష్టోత్తర శతనామావళి పూజ,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం బట్టు క్రిష్ణయ్య పార్వతమ్మ, ఆగు యాదయ్య జ్యోతి దంపతులు విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో భవాని మాత మాలధారణస్వాములు, తరాల శ్రీనివాస్, మల్లె బోయిన రామలింగయ్య, మల్లె బోయిన సత్తయ్య, గురిజ సాయి శివ,మల్లె బోయిన వెంకటెశ్వర్లు (అద్వాని), యాళ్ళ భూపతి రెడ్డి, విద్యార్థులుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్లగొండ అభివృద్ధి పై చర్చకు సిద్ధం..

**ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం ..**
**దమ్ముంటే బీఆర్ఎస్ నేతలు చర్చకు రావాలని సవాల్..**
**నల్లగొండ, మిర్యాలగూడ ఏ సెంటర్ లోనైనా ఒకే ..**
**రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే ..**
**సోయి లేకుండా మాట్లాడుతున్న జగదీష్ ని గొల్లగూడ ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలి ..**
**ఎమ్మెల్సీ, నల్గొండ డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్**





**నల్లగొండ, ప్రభాతవార్త సెప్టెంబరు 29 :** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హయాంలో నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు వస్తే తాము సిద్ధమేనని ఎమ్మెల్సీ, నల్లగొండ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ బీఆర్ఎస్ ప్రతినిధులకు సవాల్ విసిరారు. సోమవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్యాలయంలో నల్లగొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి తో కలిసి టీఆర్ఎస్ అలియాస్ బీఆర్ఎస్ బాకీ వడ్డీ కార్డు పోస్టర్ ను విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 22 నెలలుగా నల్లగొండ పట్టణం తో పాటు నల్గొండ నియోజకవర్గ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సారథ్యంలో వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. కొంతమంది బీఆర్ఎస్ నాయకులు గత ప్రభుత్వంలో వచ్చిన నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని అవాస్తవాలు మాట్లాడుతున్నారని, ఈ విషయంపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని నల్లగొండలో నైనా, మిర్యాలగూడలో నైనా ఏ సెంటర్ లో నైనా ఒకే అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక రూ. 24 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీదని , బిఆర్ఎస్ పార్టీ ఎస్సీలకు మూడెకరాలు, రైతులకు రుణమాఫీ ఐదు సంవత్సరాల వడ్డీ,నిరుద్యోగులకు 3000, డబుల్ బెడ్ రూమ్ బాకీ కార్డులు ఉన్నాయని మండిపడ్డారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని గొల్లగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే అడ్మిట్ చేయాలని,తమ ప్రభుత్వం అధికారం పోయి సోయి లేకుండా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని హెచ్చరించారు. అన్ని ప్రాజెక్టులను పెండింగ్ పెట్టిన ఘనత మీ కెసిఆర్ దని, కాలేశ్వరం పేరు మీద లక్షల కోట్లు దోచుకున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని మీరు ధర్నా చౌకులు ఎత్తేస్తే తిరిగి మేమే ధర్నా చౌక్ ఏర్పాటు చేశామని తెలిపారు. నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ చాలా పటిష్టంగా ఉన్నదనిఇద్దరు మంత్రులు ఎమ్మెల్యేలతో సహా కాంగ్రెస్ పార్టీ పని తనాన్ని నల్లగొండ ప్రజలు మెచ్చుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ ముందుకెళ్తుందనికొన్ని గ్యారెంటీలు అమలు కాకపోవటం బీఆర్ఎస్ చేసిన అప్పులే ముఖ్య కారణమని తెలిపారు. రేపు జరగబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. ఈ సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, షబ్బీర్ బాబా, చింతపల్లి గోపాల్, కిన్నెర అంజి, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 29

అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ కోరారు. నార్కట్పల్లి మండలం చౌడంపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు శ్రీ సరస్వతీ దేవిగా అమ్మవారి దర్శనం ఇవ్వడం జరిగింది. సోమవారం నాడు దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమ కలిగిన శ్రీ కనకదుర్గమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో కొలవాలని, దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరి పైన ఉండాలని, రైతులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో



విలసిల్లాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చెరుకుపల్లి వినయ్ కుమార్, గణేష్, విష్ణు, సురేష్,శివకుమార్, విశ్వతేజ, విగ్నేష్, రోహిత్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురం లో వివాదాస్పదంగా చర్చి

***గరిడేపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :*** గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో ఒక చర్చి వివాదాస్పదంగా మారింది. గ్రామంలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన ఒక చర్చి తన పేరు మీదకు మార్చాలంటూ సూర్యాపేటకు చెందిన ఒక వ్యక్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు గ్రామంలో నిర్మించిన చర్చి గ్రామానికి చెందినదని గ్రామస్తులు అనేకమంది ప్రతి వారం చర్చిలో ప్రార్థనలు చేస్తున్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామాల్లో ఉన్న చర్చి ఇప్పుడు మాది అంటూ ఒక వ్యక్తి వచ్చి దరఖాస్తు చేసుకోవటానికి గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంలో ఎలాంటి ఆధారాలు లేకుండా చర్చి ఎవరి పేరు మీదికి ఎక్కించరాదని గ్రామస్తులు గ్రామపంచాయతీ అధికారికి, మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు. సూర్యాపేటకు చెందిన సదరు వ్యక్తి తన పరపతిని ఉపయోగించి



తప్పుడు ధృవపత్రాలను సృష్టించి చర్చిని కొనుగోలు చేసినట్లుగా అధికారులను బెదిరిస్తూ, స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో గ్రామానికి చెందిన లక్ష్మమ్మనే మహిళ సెవెంత్ డే అనే సంస్థకు చర్చి నిర్మించడం కోసం అమ్మినట్లు గ్రామస్తులు తెలిపారు. సెవెంత్ డే సమస్త తనకు అందని తప్పుడు ధృవపత్రాలు చూపిస్తూ రికార్డులలో తన పేరు నమోదు చేయాలంటూ అధికారులని బెదిరించడాన్ని గ్రామ స్తులు తీవ్రంగా ఖండించారు. సెవెంత్ డే సంస్థ నిర్వాహకులు ఎవరికి అమ్మలేదని, త్వరలోనే గ్రామానికి వచ్చి చర్చి విషయంలో పూర్తి వివరాలు అందిస్తామని వారు తెలిపినట్లు గ్రామస్తులు వివరించారు. ఈ విషయంపై ఎంపీడీవో సరోజ కు సోమవారం రంగాపురం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిల్ల నవీన్, మీసాల వెంకన్న, ఏసురత్నం, అరవిందు, బుచ్చయ్య, బిక్షం, సైదులు, ముత్తయ్య, రవి, రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.